1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | సెప్టెంబర్ 03, 2023 | www.navatelangana.com

గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో నిర్మిస్తున్న గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మరో రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందుపట్ల గ్రామ గౌడ సంఘం, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసి గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు అవసరమని కోరగా వెంటనే ఆయన స్పందించి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వనం చంద్రరావు, ఎంపీటీసీ విమర్పాక లక్ష్మీ వెంకన్న, నాయకులు దోసపాటి వెంకటనారాయణ, జిల్లా జానయ్య, గోనే నర్సింహారావు, చింతమల్ల శ్రీను, గౌడ సంఘం అధ్యక్షుడు కొప్పు నరసయ్య, కొల్లు నరసయ్య కొప్పు సత్తయ్య, పుట్ట నాగయ్య, టంగుటూరి సైదులు, నర్సింగ్ సత్తయ్య, కొల్లు శ్రీకాంత్, పుట్ట సందీప్, పుట్ట రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ కోరారు. శనివారం మండలంలోని ఒగోడు గ్రామంలో బూతు స్థాయి కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బగోని విజయలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, కౌన్సిలర్ రాచకొండ సునీల్, మాజీ ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, దళిత బంధు కోఆర్డినేటర్ దైద పరమేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల స్కైలాబ్, నాయకులు గిద్దె అంజయ్య, చిట్టిపాక సైదులు పాల్గొన్నారు.

సహకారం అందించని సహకార సంఘం

•పంట రుణాల కోసం నో డ్యూ ఇచ్చే వారే లేరు •సస్పెండ్ ఆర్డర్ ఇవ్వకుండానే సీఈవో సస్పెండ్ అయ్యాడు అంటున్న చైర్మెన్ •విధులలో ఉంటూనే సస్పెండ్ అయ్యానని రైతులకు సహకరించని సీఈవో •రైతులకు ఎరువులు కూడా అందించని వ్యవసాయ సహకార సంఘం

నవతెలంగాణ-నాంపల్లి

రైతులు పంట రుణాలను పొందటానికి సహకరించడం, ఎరువులను అందించడం, రైతులు పంటలు అమ్ముకోవడానికి ఏర్పాట్లను చేయడంతో పాటుగా వ్యవసాయ అభివృద్ధికి రైతులకు సహకారం అందించాల్సిన నాంపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు సహకారం అందించడంలో విఫలం చెందినట్లుగా సంఘం పనితీరును బట్టి తెలుస్తున్నది. నాంపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు నో డ్యూ సర్టిఫికెట్లు ఇచ్చేవారు, ఆర్టీఐ ద్వారా వచ్చిన దరఖాస్తులకు సమాచారం ఇచ్చేవారు, ధాన్యం కొనుగోలులో తక్కువ డబ్బులు వచ్చిన రైతులకు సమాధానం చెప్పే వారే కరువయ్యారు. తెలంగాణ ప్రభుత్వం 2018 ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం రుణమాఫీ చేస్తూ ఉండడంతో రైతులు మరల పంట రుణాలను పొందడం కోసం, మరికొందరు రుణాల రెన్యువల్ చేసుకోవడానికి బ్యాంకులకు ఇవ్వవలసిన నో డ్యూ సర్టిఫికెట్ కోసం నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాంపల్లి పీఏసీఎస్ సీఈవో రైతులకు పంట రుణాల కోసం నో డ్యూ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా నేను రెండు నెలల క్రితం సస్పెండ్ అయ్యాను.. నేను ఇవ్వనని చెబుతున్నారు. సస్పెండ్ అయినట్టుగా ఏదైనా ఆర్డర్ ఇచ్చారా అని అడగగా ఏ ఆర్డరు ఇవ్వలేదు కానీ చైర్మెన్ నువ్వు సస్పెండ్ అయ్యావు అని చెప్పారని సీఈవో సమాధానం ఇస్తున్నారు. కానీ సీఈవో ప్రతిరోజు విధులకు హాజరవుతూ ఉన్నారు. కానీ రైతులకు మాత్రం ఏ విధంగా సహకరించడం లేదు.

శనివారం చాలామంది రైతులు పీఏసీఎస్ కార్యాలయానికి నో డ్యూ సర్టిఫికెట్ కోసం వచ్చి ఎవరు సంతకం పెట్టకపోవడంతో నిరాశతో వెను తిరగడం కనిపించింది. సీఈవో సస్పెన్షన్ గురించి పీఏసీఎస్ చైర్మెన్‌ను వివరణ కోరగా పాలకమండలి తీర్మానం మేరకు డీసీఓ నాంపల్లి పీఏసీఎస్ సీఈఓను సస్పెండ్ చేశామని తెలిపారు. కానీ నేటి వరకు తీర్మానం కాపీ కానీ, సస్పెండ్ ఆర్డర్ కానీ సీఈఓకు ఇవ్వలేదని తెలియజేశారు.



> **నాలుగు రోజులుగా ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నాను**
> **రమావత్‌తావు (రాజ్య తండా)**
> వంట రుణం తీసుకోవడానికి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవడం కోసం నేను పీఏసీఎస్ కార్యాలయం చుట్టూ గత నాలుగు రోజులుగా తిరుగుతున్నాను. ఒక్కొక్కసారి ఆఫీసుకు తాళం వేసి ఉంటుంది. ఎవరైనా ఉంటే సంతకం పెట్టేవారు ఎవరూ లేరని చెబుతూ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. దయచేసి నో డ్యూ సర్టిఫికెట్ ఇప్పించగలరు.

రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఎరువులను అందించడం వలన ఆర్థికంగా కొంత లాభం చేకూరుతుంది. రైతులకు వ్యవసాయ అభివృద్ధికి సహకరించవలసిన పాలకమండలి, అధికారులు ఎలాంటి ఎరువులు అందించక పోవడంతో ప్రయివేటు ఫర్టిలైజర్స్ వద్ద రైతులు ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసి నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పీఏసీఎస్ ద్వారా ఎరువులను విక్రయిస్తే సంఘం ఆర్థికంగా బలోపేతం కావడంతోపాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. పీఏసీఎస్ ద్వారా ఎరువులను విక్రయించాలంటే వ్యవసాయ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సెప్టెంబర్ 2022 నాటికి పీఏసీఎస్ వారి ఫరలైజర్ లైసెన్స్ రెన్యువల్ సమయం అయిపోయినప్పటికీ ఇప్పటికీ రెన్యువల్ చేసుకోలేదని మండల



వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఫర్టిలైజర్స్ విక్రయాల కోసం లైసెన్స్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఉండడంతో రైతుల పట్ల వ్యవసాయం పట్ల పాలకమండలికి ఉన్న నిర్లక్ష్యం స్పష్టం అవుతున్నది అని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వేసంగిలో నాంపల్లి పీఏసీఎస్ ద్వారా చేసిన ధాన్యం కొనుగోలులో చాలా మంది రైతులు తమకు రావాల్సిన డబ్బులు తక్కువగా రావడంతో రెండు మూడు రోజులు ఆందోళనలు చేసి, కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి సమాధానం చెప్పేవారు లేకపోవడంతో చేసేది ఏమీ లేక నేటికీ మౌనంగా ఉండి పోయారు. ధాన్యం కొనుగోలు విషయంలో జరిగిన అవకతవకలను కప్పిపుచ్చుకోవడానికి మాత్రమే సీఈవో సస్పెండ్ అయ్యాడని చెబుతున్నారని, సస్పెండ్ అయితే అతనికి ఆర్డర్ కాపీ ఎందుకు ఇవ్వరని, సస్పెండ్ అయితే విధులు ఎలా నిర్వర్తిస్తున్నాడని, సస్పెండ్ అయిన సీఈవో స్థానంలో మరొకరికి బాధ్యతలు ఎందుకు ఇవ్వడంలేదని పలువురు రైతులు పాలకమండలిపై అనుమానం వ్యక్తం చేస్తూ, ధాన్యం కొనుగోలులో మోసం, రైతులకు ఎరువులు అందించడంలో, పంట రుణాలు ఇప్పించడంలో నిర్లక్ష్యం చేస్తు రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వల్ల రైతులకు ఏం సహకారం ఉన్నదని ప్రశ్నిస్తున్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు

•ధరల నియంత్రణలో పూర్తిగా విఫలం
•9 ఏండ్ల పాలనలో 100 లక్షల కోట్ల అప్పు
•అటకెక్కిన దళిత, గిరిజనులకు మూడు ఎకరాల హామీ
•సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగము, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో యువత 65 శాతం వరకు ఉన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగిందని తెలిపారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ ఎన్నికల్లో వాగ్దానం చేసి గెలిచిన తర్వాత ఆ హామీని విస్మరించి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలనే ప్రయివేటీకరిస్తూ ఉద్యోగాలకు ఎసరు తీసుకొచ్చే పని చేస్తుదని ఆరోపించారు. అగ్నిపథ్ పేరుతో కాంట్రాక్టు ఉద్యోగాలను భర్తీ చేసి ఉపాధి భద్రతను దూరం చేస్తోందని, మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి దాన్ని నిర్వీర్యం చేసే పనిలో నిమగ్నమైందని విమర్శించారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను రోజురోజుకు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో 100 లక్షల కోట్ల అప్పును చేసి ప్రజలపై చరిత్రలో ఎన్నడూ లేనంత ఆర్థిక భారాలను మోపుతుందని చెప్పారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఏడాదికి లక్ష ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, నోటిఫికేషన్ల లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, దళిత, గిరిజనులు అందరికీ మూడు ఎకరాల భూమిలాంటి హామీలను అటకెక్కించారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని, అధిక ధరలను తగ్గించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏఎంఆర్పి, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో తీవ్ర కరువు ఛాయలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోసిన నారుమల్లు ఎండిపోతున్నాయని, సాగు చేయడానికి నీరు లేకపోవడంతో నాటు చేయడానికి పొలాలు దున్న లేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయకట్టు పరిధిలోని రైతాంగం తీవ్ర ఆందోళనతో ఉన్నారని గుర్తు చేశారు. సాగరాయకట్టు ప్రాంతంలో రైతులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల ఆందోళన దృష్టిలో ఉంచుకొని వెంటనే నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య డీ. మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, సిహెచ్.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

•సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 104 కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లా కలెక్టరేట్ ముందు ఒకరోజు నిరసన దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 2008లో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా ఎంపికై సేవలందిస్తున్న వీరిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ట్రెజరీ ద్వారా నెలనెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరిగే వరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 104 ఉద్యోగులు నిరసన దీక్షలో కూర్చుని సాయంత్రం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి ఒకరోజు దీక్షను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ముగించారు. ఈ కార్యక్రమంలో 104 కాంట్రాక్టు ఉద్యోగులు శ్రావణ్‌కుమార్, మజీద్, అలీ, శివ, చరణ్, స్వప్న, వెంకటయ్య, సంగేపు శేఖర్, సునీత, కళ్యాణి, లావణ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి పేదలకు వరం

చెక్కులను అందజేసిన సిద్దార్థ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ ఎమ్మెల్యే తనయుడు నల్లమోతు సిద్దార్థ అన్నారు. శనివారం మండలంలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌చారి కుటుంబానికి వైద్య సేవల నిమిత్తం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయలు, పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన శంకర్‌కు మంజూరైన 36వేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, నాయకులు పొట్ల వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత ఐక్య మహాసభ కరపత్రం విడుదల

నవతెలంగాణ-హాలియా

తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన మిర్యాలగూడలో నిర్వహించే దళిత ఐక్య మహాసభ కరపత్రాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ హక్కులకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు లింగాల ప్రభాకర్, అనుముల మండల కన్వీనర్ దుబ్బ కోటేష్, కాశీం, వెంకటయ్య రాములు, వాసు, కోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి

•ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



నవతెలంగాణ-హాలియా

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 44 జిల్లా మహాసభల ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే పాఠ్యాంశాలను అంశాలను తొలగించి మతతత్వం నూరిపోసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రయివేట్ విద్యా రంగాలను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులు చదువుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. అందరికీ సమాన విద్య అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. పేద విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్, గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యాసంస్థలలో పెండింగ్ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాజకీయలతీతంగా విద్యార్థులు బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో బలమైన విద్యార్థి పోరాటాల నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, రేణుక, సైదా, రమేష్, వెంకటేష్, వీరన్న, జగన్ , కమల్, శంకర్, తరుణ్, రవి, సంపత్, ఆకాష్, ప్రసన్న, నగపుష్ప, అనిల్, వినయ్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన పాలనే డెయిరీ కేంద్రాలకు పంపాలి

•ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి




నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పాడి రైతులు కల్తీ పాలు లేకుండా నాణ్యమైన పాలు సేకరించి విజయ డైరీ పాల కేంద్రాలకు పంపాలని, నల్లగొండ నియోజక వర్గంలో విజయ డెయిరీ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం విజయ డైరీ, ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు ముద్ర లోన్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు ముద్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలే కాక కోళ్ల పెంపకం, కూరగాయలు పండించడం వల్ల రైతులు రాబడి పెంపొంది అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రతి గ్రామం నుండి 50 యూనిట్ల చొప్పున ప్రతి గ్రామంలో 100 పాడి పశువుల చొప్పున 5000 యూనిట్లు, 10,000 పాడి పశువులు ఇప్పించాలని లక్ష్యం నిర్దేశించారు. అనంతరం విజయ డెయిరీ రాష్ట్ర చైర్మెన్ సోమ భరత్ కుమార్ మాట్లాడుతూ పాడి రైతులు పశువుల కొనుగోలు కోసం ముద్ర లోన్లు ఇప్పిస్తున్నట్లు, పాడి పరిశ్రమను పెంపొందించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ప్రతి గ్రామంలో విజయ డెయిరీ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డెయిరీ జనరల్ మేనేజర్ మల్లయ్య, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల పశు వైద్యాధికారులు, గోపాల మిత్రలు, అన్ని మండలాల పాడి రైతులు, డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం

•ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-దేవరకొండ

కళ్యాణ లక్ష్మీ పేదలకు వరమని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరడుగొమ్ము మండలానికి చెందిన 56 మందికి రూ.56 లక్షలు, చందంపేట మండలానికి చెందిన 56 మందికి రూ.56 లక్షలు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కేతవత్ బాలు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, జర్పుల లోక్యానాయక్, జటావత్ రవి, రమేష్, వంకునవత్ నాగునాయక్, గంగిడి కొండల్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, వాడిత్య బాలు, అర్జున్ సింగ్, బలవద్ది రాజ్, కుంభం నరేష్, రమేష్‌నాయక్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జీఎన్ఎమ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023-24 సంబంధించి జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ(జీఎన్ఎం) కోర్సులో ప్రవేశాల కోసం అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎ.కొండలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7989515341ను సంప్రదించాలని పేర్కొన్నారు.



నార్కట్‌పల్లి డిపో ఆదాయంలో రెండవ స్థానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాఖీ పండుగ సందర్భంగా ఈనెల 01 వ తేదీన నార్కట్‌పల్లి డిపో అత్యధిక ఆదాయం సంపాదించి 100 ఓఆర్‌తో నల్లగొండ రీజియన్‌లో రెండవ (2) స్థానం పొందినందుకుగాను వీసీ, ఎండీ సజ్జనార్, నల్లగొండ ఆర్ఎం శ్రీదేవీ నార్కట్‌పల్లి సిబ్బందిని ప్రత్యేకంగా శనివారం అభినందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకటమ్మ సిబ్బంది అందరికి స్వీట్లు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు.



'నాభూమి నాదేశం'

నవతెలంగాణ-పెద్దవూర

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల స్మరణకు గుర్తుగా ప్రధాని మోదీ పిలుపు మేరకు నాభూమి నాదేశం ఈ నేల ఈ మట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాగార్జున సాగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కంకణాల నివేదితారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వెల్మగూడెం బూత్ నెంబర్ 54, 55 లో రామాలయం గుడి స్థలంలో ఇంటింటి తిరిగి మట్టి సేకరించి మాట్లాడారు. నాగార్జునసాగర్ ఇంచార్జ్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, చెన్నం గంగా, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకొండ నరసింహ, ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల సరేష్, బీజేపీ సీనియర్ నాయకులు గోవిందు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నులక వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చాఅధ్యక్షులు చెన్నం నరేష్, మండల మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం



నవతెలంగాణ-కేతపల్లి

అమరుల త్యాగాలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. కేతెపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు లక్కపాక మీనయ్య(94) అనారోగ్యంతో మరణించారు. ఈ శనివారం అతని అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో పోరాటాలకు ఉద్యమాలకు పేరుగాంచినతుంగతుర్తి గ్రామంలో పుట్టిన లకపాక మీనయ్య తన జీవితం చివరి వరకు ఎర్రజెండాని అంటిపెట్టుకొని ఉండి ఎర్రజెండా ఆశయం కోసం పంపించేశారన్నారు.ఎర్ర జెండా బాటలో నడిచి త్యాగాలు చేసిన అమరుల త్యాగాలు ఎప్పటికి మరువలేనివి చెప్పారు. ఎర్ర జెండా ద్వారానే పేద ప్రజల కష్టాలు అసమానతలు పోయి సమ సమాజం ఏర్పడుతుందని నమ్మి చివరి వరకు ఎర్రజెండా బట్టిన వ్యక్తి మీనయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మండల కమిటీ సభ్యులు గోలి ఎల్లయ్య కుకుట్ల శోభన్, ఇటిక్యాల సురేందర్, నాయకులు లింగంపల్లి, వెంకన్న, ధనరాజు, కోటేష్, వంగూరి వెంకన్న భిక్షం పాల్గొన్నారు.

బైపాస్ రోడ్‌లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని చింతపల్లి బైపాస్ రోడ్డుపై రోడ్డు ప్రమాదంలో నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్ సాదినేని శ్రవంతి శ్రీనివాసరావు హైవే మేనేజర్ ఎండీ. షాహిద్‌కు వినతిపత్రం సమర్పించారు. బైపాస్ రోడ్డు వద్ద వాహనాల రద్దు పెరిగిందని నిత్యం వేల మంది రోడ్డు దాటుతున్నారని తెలిపారు. స్పీడ్ బ్రేకర్ లేకపోవడం వల్ల వాహనాలు వేగంగా వెళుతున్నాయని, దీనివలన ప్రమాదాలు జరిగి అనేకమంది మృత్యువత పడుతూన్నారని గుర్తు చేశారు. స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చు అని చెప్పారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్ షాహిద్ ఉన్నతాధికారి దృష్టి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మురళిచారీ, పల్ల శ్రీను, నాగేశ్వర్‌రావు, నాగరాజ్, వీవీ రావు, సత్యనారాయణ, రామాచారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులివ్వాలి

నవతెలంగాణ-చండూరు

అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంవత్సరాలు దాటినఅర్హులైన పేదలకు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందుపాలక ప్రభుత్వాలు అనేక హామీలు ఇచ్చి, నేటికీ అమలు చేయలేదని పేర్కొన్నారు.

వ్యాపార అనుమతులు ఇవ్వద్దని వినతి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వచ్చి నార్కట్‌పల్లి పట్టణంలో మార్కెట్ ధర కంటే ఎక్కువగా షాపు కిరాయి చెల్లిస్తూ స్థానికుల వ్యాపారాలను బంగం చేస్తున్నా అన్య రాష్ట్రాల వారికి వ్యాపారంలో అనుమతులు ఇవ్వద్దని కోరుతూ శనివారం స్థానిక వ్యాపారస్తులు సర్పంచ్ దూదిమెట్ల శ్రవంతికి వినతి పత్రం సమర్పించారు. ఇతర రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చి నాసిరకం వస్తువులను విక్రయిస్తూ స్థానికులను మోసం చేస్తున్నారని ఇలాంటి వారికి పట్టణంలో వ్యాపార అనుమతులు ఇవ్వద్దని కోరారు ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు అడ్డం శ్రీనివాస్, బెల్లీ దశరథ, బోయపల్లి శ్రవణ్, అధ్యక్షులు బోడ వెంకన్న గౌడ్, కొప్పు అంజన్, పసునూరి శివరాం, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి

నవతెలంగాణ-నాగారం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియంకుమార్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.నిత్యావసర ధరలతో పేదల బతుకులు దుర్భరంగా మారుతున్నాయన్నారు.ఈనెల 4దీ నుండి 7వ తేదీ వరకు నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపడ్తామని, జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి గూడపూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భిక్షం, మహేందర్, పద్మ, స్వరూప ,అంజయ్య, యాదమ్మ, పిచ్చయ్య, మల్లయ్య, వెంకన్న, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఐకేపీ,వీఓఏల వేతనాల పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేరేడుచర్ల ప్రధాన కూడలిలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చిత్రపటాలకు మండల ఐకేపీ వీఓఏలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నరసయ్య, మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, మార్కెట్ చైర్మెన్ నాగండ్లశ్రీధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ అనంత శ్రీనివాస్‌గౌడ్, ఆకుల జగతయ్య, ఏపీఎం నాగేందర్, సీసీలు జైత్రం సైదులు,వీఓఏల సంఘం మండలఅధ్యక్షులు శానం రామయ్య పాల్గొన్నారు.



అధిక ధరలు, నిరుద్యోగ సమస్యపై..

3 నుండి 7 వరకు నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువుల అధిక ధరలను నిరసిస్తూ ఈనెల 3నుండి 7 వ వరకు జిల్లావ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరిచే విధంగా నిత్యావసరాల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు.కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పెరిగిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా 3 నుండి 7 వరకు ఆయా గ్రామాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను అన్ని పోరాట కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని కోరారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో అనేక మత కలహాలు కుల కొట్లాటలు ప్రాంతీయ విభేదాలతో ప్రజలను రెచ్చగొట్టి ఘర్షణలకు దారి తీసే విధంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు.అధికారానికి రాకముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో అవినీతి, అక్రమాలు అరికడుతూ అవినీతి రహితపాలన అందిస్తానని వాగ్దానం చేసిన మోడీ దేశ సంపద మొత్తం ఆదాని,అంబానికి దోచి పెడుతూ ప్రజలపై అనేక భారాలు మోపుతున్నాడని విమర్శించారు.పసిపిల్లలు తాగే పాలు, పెరుగు చదువుకున్న విద్యార్థులపై పెన్ను, పుస్తకాలు, పెన్సిల్, చాకు పీసులపై జీఎస్టీ విధించి ధరల భారం మోపుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలు తెగ అమ్మేస్తూ వెనకబడిన తరగతులకు షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలకు రిజర్వేషన్ లేకుండా ఉపాధికి దూరం చేస్తున్నాడని విమర్శించారు.పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాడని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించి కార్మికుల పొట్ట గొడుతున్నాడని ఆరోపించారు.కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రుణాలు మాఫీ చేస్తూ రైతులకు మాత్రం రుణాలు మాఫీ చేయడం లేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా దేశ ప్రజలు బీజేపీ పరిపాలనలో జరుగుతున్న దురాగతాలను అర్థం చేసుకొని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, భారతదేశాన్ని లౌకిక సెక్యులర్ దేశంగా కాపాడుకోవాలని కోరారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పిల్లలలో మేధోశక్తి మెరుగుపరచాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఇన్నోవేషన్ కార్యక్రమాల ద్వారా పిల్లలలో మేదో శక్తి పెరుగుతుందని కలెక్టర్ యస్.వెంకట్రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రదర్శించిన ఈ ఇన్నోవేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి మాట్లాడారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత తో పాటు మేధోశక్తి పెరుగుతుందన్నారు.సూర్యాపేట జిల్లా విద్యా విభాగం ఆధ్వర్యంలో జిల్లా 23 మండలాల నుండి మండలానికి ఒకటి చొప్పున ఇన్నోవేషన్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఇన్నోవేటర్‌ను కలెక్టర్ అభినందించడమే కాకుండా 23 ఇన్నోవేషన్స్ నుండి పది ఇన్నోవేషన్‌ను సెలెక్టు చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు,విద్యార్థులు, ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్ హైదరాబాద్ వారు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్‌గౌడ్

నవతెలంగాణ-కోదాడరూరల్



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ కమిటీ గెస్ట్‌హౌస్‌లో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ అధ్యక్షతన ప్రెస్‌క్లబ్ నియోజకవర్గ అధ్యక్షులుగా గాంధీని నియమించి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, టీయూడబ్ల్యూజేహెచ్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, సురేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవఅధ్యక్షులు పూర్ణచందర్‌రావు, ఎలక్ట్రాన్ మీడియా ప్రధానకార్యదర్శి గంధం వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్, నందిపాటివెంకన్న, కుడుముల సైదులు, మాతంగి సైదులు, గోపాల్, శ్రీకాంత్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, షేక్ నజీర్, శ్రీహరి, సత్యరాజు రమేష్, మల్లయ్య, రామారావు, వేణుగోపాల్, గోపి, నరేష్, బుచ్చిరాములు, బసవయ్య, మహమూద్, జి లక్ష్మీ నారాయణ, హరీష్, అశోక్‌రెడ్డి, శ్రీను, నాగరాజు, వెంకన్న, పాల్గొన్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలో శ్రావణమాస పెండ్లిండ్ల సందడి

- నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గంలో శ్రావణమాస పెండ్లిండ్ల సందడి నెలకొంది. తరలివచ్చిన బంధుగణం, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆశీర్వాదాలతో వైభవంగా జరుగుతున్న వివాహ వేడుకల సాక్షిగా యువతీ యువకులు ఒక్కటవుతున్నారు.శనివారం ఒక్క రోజే సుమారుగా పది వివాహ శుభకార్యాలకు హాజరైన మంత్రి శతమానం భవతి అంటూ నూతన నిండు నూరేళ్ళు కలిసి జీవించాలని ఆశీర్వదించారు.మొదటగా సూర్యాపేటలోని సదాశివరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కందగట్ల గ్రామానికి



చెందిన ముద్ద వెంకట్‌రెడ్డి కూతురు, త్రివేణి ఫంక్షన్‌హాల్‌లో వాసా వెంకన్న కుమారుడు, మోతె మండలం రాఘువపురం వద్ద కారింగుల శ్రీనివాస్‌గౌడ్ కుమార్తె, బాలజీ ఫంక్షన్‌హాల్లో సీనియర్ జర్నలిస్ట్ దేవరశెట్టి రవి సంధ్యారాణి ల కుమార్తె హర్షిత,అనిల్ కుమార్ ల వివాహం, నెమ్మికల్ శుభం ఫంక్షన్‌హాల్‌లో పాత సూర్యాపేటకు చెందిన అలుగూరి ఆంజనేయులు కుమార్తె, సీతారామ ఫంక్షన్‌హాల్‌లో ఎక్కటి పద్మనాభరెడ్డి కుమారుడి , మిడతనపల్లిలో సామ మధుసూదన్ కూతురు, పాతర్ల పహాడ్‌లో ఉపసర్పంచ్ కొంగల జానయ్య కూతురు వివాహాలకు హాజరైన మంత్రి బంధుగణంతో సెల్ఫీలు దిగుతూ, తాను దించుతూ సందడి చేశారు. మంత్రి వెంట జిల్లా పరిషత్ చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్,మారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, తూడి నర్సింహారావు, మర్ల చంద్రారెడ్డి, బొల్లే జానయ్యసల్మా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-మునగాల

నాగార్జునసాగర్ నీటిని విడుదల చేసి ఎండుతున్న వరి పంటపొలాలను కాపాడాలని రైతుసంఘం మండలఅధ్యక్ష కార్యదర్శులు చందాచంద్రయ్య,దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం గణపవరంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయని తెలిపారు.బోర్లు,బావులు వట్టి పోయి నీరు దొరకడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి వరిపొలాలకు వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక మంలో నాయకులు దాసరియల్లయ్య, పగిళ్లసైదులు, కందుల కనకయ్య,సీపీఐ(ఎం)గ్రామకార్యదర్శిచందావెంకన్న పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, కాంగ్రెస్ నాయకులు రాజబహుదూర్‌రెడ్డి, నేల్లుట్ల మహేష్,నకిరేకంటి మధు,ఎన్ఎస్‌యూఐ నాయకులు కొండగడుపుల ప్రవీణ్, మరికంటిఅశోక్, ఉప్పుల మురళియాదవ్, కొంచెం అల్లి, అజయ్, రాకేష్, సందీప్,మడ్డి శ్రావణ్‌గౌడ్, కందుకూరి శ్రీకాంత్,విజయ్, రాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి శనివారం బీజేపీ నాయకులు తూముల సాయి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గ్యాస్ ధరలలో సాధారణ గ్యాస్‌కు రూ.200, ఉజ్వలగ్యాస్‌కు రూ.400 తగ్గించి మహిళలకు అండగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో రంగినేని విజయ్‌కుమార్, చామకూరి వెంకటేష్, రాపర్తి వెంకన్న, ఒగ్గు వినోద్, రమేష్, రఘు, పరమేష్, శ్రీను, ఆరె ప్రభాకర్, శోభన్, రాములు, మచ్చ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు బహూకరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దుపహాడ్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన దాతలు రూ.40 వేల విలువ గల బెంచీలను శనివారం బహూకరించారు.దాతలు దొంగరి పెద్ద జానకిరామయ్య, సూర్యాపేటకు చెందిన భారత్ గ్యాస్ ఏజెన్సీ ఇరుగు కోటేశ్వరి సూర్యాపేట స్ఫూర్తి క్లబ్ అధ్యక్షురాలు హైమావతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ కుమారిలు మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఎం వెంకన్న, సీఆర్పీ నాగు, సహాయ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, వార్డుసభ్యులు మల్లేపల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో మిగిలిన ఇంటర్ ప్రవేశాలకు అప్లై చేసుకోండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అనాజీపురం మోడల్ స్కూల్ లో ఇంటర్ ఫస్టియర్ లో ప్రవేశాల కొరకు ఈ నెల 16లోపు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని అనాజీపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి ప్రమీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. వివరాలకు 9133033320, 7981046143 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

'పెంటమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు'

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మాజీ వార్డుసభ్యులు కోట పెంటమ్మ మృతి పార్టీకి తీరనిలోటని మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండలంలోని తుమ్మల్‌పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు పెంటమ్మ మృతి చెందగా మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి తండా చంద్రయ్య, పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ మాణిక్యం, కానుగు దుర్గయ్య, మారపాక సైదులు, ఐలయ్య, మాజీ ఎంపీటీసీ పిడమర్తి నరసయ్య, బండారు నాగయ్య, పొట్టపెంజర వీరయ్య, భిక్షం, ఎరగాని లింగయ్య, వరకొండ భిక్షం, ఉప్పల సత్తయ్య, పాల్గొన్నారు.

గౌడలకు ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే మద్దతు



నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

గౌడ కులానికి చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన టికెట్లు కేటాయింపు ఇచ్చిన పార్టీలకు మద్దతు ఇస్తామంటూ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్ట విజయకుమార్ తెలిపారు. ఆత్మకూరుఎస్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడ కులానికి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించిన పార్టీలకు ఓట్లు వేస్తామని తెలిపారు.మనలోని అన్ని నియోజకవర్గాల్లో గౌడ కులాల బలం అధికంగా ఉన్నదని, వారి మద్దతుతోనే ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో అడుగు పెడుతున్నారని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కులాలకు జనాభా ప్రాతిపదికన గౌడ ల కు సీట్లు కేటాయించిన పార్టీలకు మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శిగ జానయ్య గౌడ్ దంతురి సోమన్న గౌడ్ సంయుక్త కార్యదర్శి తాడూరి సైదులుగౌడ్,అధికార ప్రతినిధి చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్, తోనూకునూరి అశోక్‌గౌడ్,జలగం మల్లేష్‌గౌడ్,తాళ్లపల్లి యాదగిరిగౌడ్, శిగ ఉప్పలయ్యగౌడ్,శిగ.కాశయ్యగౌడ్, శిగ కిశోర్‌గౌడ్, మామిడి సీతరాములుగౌడ్,మద్దెల వెంకన్నగౌడ్, కమలాకర్‌గౌడ్, సిగ జానయ్య, జలగం మల్లేష్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-తుంగతుర్తి



గ్రామీణ క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,క్రీడల్లో గెలుపోటములు సహజమని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.తుంగతుర్తి మండల పరిధిలోని బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీల బహుమతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.ఈ పోటీలో అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలో బాలుర గురుకుల పాఠశాల ప్రథమ స్థానంలో, మైనార్టీ గురుకుల పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్ 14 బాలుర కబడ్డీ పోటీల్లో మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రథమ స్థానంలో మైనార్టీ గురుకుల పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్ 17 బాలుర వాలీబాల్ ప్రథమ స్థానం మైనార్టీ గురుకుల పాఠశాల, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ తుంగతుర్తి, అండర్ 14 బాలుర వాలీబాల్ ప్రథమ స్థానం మైనార్టీ గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం బాలుర గురుకుల పాఠశాల సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా బాలికల వాలీబాల్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రథమ స్థానం సాధించగా వెలుగుపల్లి పాఠశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య,స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, ఏటీపీ రాజశ్రీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య పాల్గొన్నారు.

రూ.2.5 లక్షల నిధులతో టాయిలెట్స్ నిర్మాణం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని పులగంబండతండా గ్రామంలో అంగన్వాడీసెంటర్‌లోని టాయిలెట్స్ నిర్మాణానికి జెడ్పీటీసీ రాపోలు నరసయ్య శనివారం శంకుస్థాపన చేశారు.స్థానిక ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దీపికాయుగంధర్ సహకారంతో రూ.2.5 లక్షల జిల్లా పరిషత్ నిధులతో అంగన్వాడీస్కూల్‌కు టాయిలెట్ల నిర్మాణానికి కేటాయించారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ సైదమ్మ, సైదా, మార్కెట్ డైరెక్టర్ బానోత్ బాలునాయక్, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ సైదమ్మ పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-చివ్వెంల

.మండలంలోని పాండ్యానాయక్‌తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ బాబునాయక్ ఇటీవల మృతి చెందారు.శనివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు నంద్యాల నరేష్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేముల చిన్నయల్కా నర్సిరెడ్డి,ధరావత్ శివ,సైదా, లచ్చు, చందు, ఎన్ఎస్ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఖాళీ ఉపాధ్యాయపోస్టులను భర్తీ చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయపోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్‌చైర్మెన్ చింతమల్ల రమేష్ డిమాండ్ చేశారు.శనివారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరివెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ సూచన మేరకు ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ అధ్యక్షులు బంధం విష్ణు(నాని), మండలఅధ్యక్షుడు దేవరకొండ సాయికృష్ణ అద్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు మెగా డీఎస్సీ దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయలేని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వీరన్ననాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పఠాన్‌సమీర్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెన్న మధుకర్‌రెడ్డి జిల్లా నాయకులు కలకోట్ల సంజీవ,చింత నవీన్ పాల్గొన్నారు.



ఉచిత కుట్టుమిషన్లు సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పురుషులకు పంపిణీ చేసినసైకిళ్లు, మహిళలకు పంపిణీ చేసిన కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని సీడబ్ల్యూసీ అధ్యక్షులు రత్నప్రసాద్, రీజియన్ కోఆర్డినేటర్ బొజ్జ ప్రశాంత్ అన్నారు.శనివారం స్థానిక విజయ్ కాలనీ సిడబ్ల్యుసి సెంటర్‌లో 30 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు,30 మంది పురుషులకు ఉచిత సైకిళ్లను అందజేసి వారు మాట్లాడారు.పేదరికంతో బాధ పడుతున్న వారిని గుర్తించి ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ రీజియన్ సభ్యులు ఎస్. జయరాజ్, ఎం.జ్ఞానేష్, వడ్డే రాజు, వి.దయాకర్, వంగాల లాజరస్, సాంద్రపాటి లాజరస్, జిల్లపల్లి కిరణ్ లు పాల్గొన్నారు.

11నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

నవతెలంగాణ-చిలుకూరు

ఈ నెల 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు.శనివారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వారోత్సవాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, ఎస్‌కె.సహాయబలి, కాంపాటి వెంకటయ్య, దొడ్డ వెంకటయ్య,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, కొండ కోటయ్య పాల్గొన్నారు.

స్థానికులతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

- కృష్ణవేణి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కృష్ణవేణి

నవతెలంగాణ-నూతనకల్

నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే స్థానికులతోటే సాధ్యమవుతుందని, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే రాజకీయంగా ముందడుగు వేస్తున్నానని కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ ఎస్.కృష్ణవేణి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.స్థానిక సమస్యల పరిష్కారం కావాలన్నా, అభివృద్ధి శరవేగంగా జరగాలన్నా,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలన్నా స్థానికరాలుగా ఈ ప్రాంత బిడ్డకు అవకాశ్ కల్పిస్తే అందరికి న్యాయం జరుగుతుందన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో వీరవనిత మల్లు స్వరాజ్యంకు అవకాశం వచ్చిందని తర్వాత ఇప్పటి వరకు మహిళా ప్రాతినిధ్యం లేదని తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఏమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేశానని తెలిపారు.



నియోజకవర్గంలో సామజిక సమీకరణాల దృష్ట్యా తుంగతుర్తి నియోజకవర్గ మాదిగలు తమ వర్గానికి సీటు కేటయించాలని కోరుతున్నారన్నారు.ప్రజా ఉద్యమాల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజాసేవలో ఉన్న తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. పేద, బడుగు బలహీనవర్గాలకు అధికారఫలాలు అందించేందుకు కృషి చేస్తానని ప్రజల ఆశీర్వాదం కోరుతున్నామని తెలిపారు.తప్పకుండా వచ్చే ఎన్నికలలో విజయం కాంగ్రెస్‌దేనన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండలపరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బయ్య బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుంగతుర్తి మార్కెట్ డైరెక్టర్ గాజుల తిరుమల్‌రావు ఒక క్వింటా బియ్యాన్ని మృతిరాలి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో. ఎంపీటీసీ ఏర్పుల నరేష్ తూముల వెంకటేశ్వరరావు, దాసరి కమలమ్మ, బాబురావు, బొడ్డు వెంకన్న, సంద జ్యోతి, తలారి భద్రయ్య, గాజుల ఆంధ్రయ్య, జతంగి కృష్ణ, జానయ్య, సుదర్శన్, లింగయ్య, గంగయ్య ,హుస్సేన్, చిరంజీవి, దేవేందర్, స్టాలిన్,రాహుల్ పాల్గొన్నారు.



సన్మానం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని వట్టి ఖమ్మంపహాడ్ గ్రామంలో చివ్వెంల మండల కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షునిగా ఎన్నికైన చీమ వెంకన్నను కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు యల్కపల్లి వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు కొండ వెంకన్నసీనియర్ నాయకులు వీరబోయిన సైదులుయాదవ్,గోగుల శ్రీను, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీరబోయిన మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - భువనగిరి

మహాత్మా జ్యోతిభాపూలే యాదాద్రి భువనగిరి పురుషుల డిగ్రీ కళాశాల లోని ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ సుభాషిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల విద్యా సంస్థ సొసైటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రారంభించినట్టు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో బీఎస్సీ కంప్యూటర్స్ బీఏ, బీకాం, బీఎస్సి, ఎంపీసీఎస్, బీజెడ్‌సీ కోర్సు లలో ప్రవేశాలకు ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు మండలం లోని అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిభా ఫూలే స్కూల్ ఆఫ్ ఎక్స లెన్స్ నందు అందజేయాలని, లేదా 8897543021 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ప్రవేశాలకు అప్లికేషన్ చివరి సెప్టెంబర్ 31 వరకు అని తెలిపారు.

అనాథలకు అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్



జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని శనివారం జనసేన చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక అమ్మనాన్నా అనాథాశ్రమంలో నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు తొర్పునూరి లింగస్వామిగౌడ్, ఎర్రగోని భాస్కర్, మర్ల శ్రీశైలం, కల్లెట్ల రాజు, పెద్దగోని లింగస్వామి, గంగాపురం రాజశేఖర్, చీమకండ్ల మధు, మారగోని శివ, విష్ణు, బ్రహ్మణచారి, మల్లేశ్, అరుష్, సుల్తాన్ రాజు, చంద్రకిరణ్, గణేశ్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని, బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సూచించారు. శనివారం ఆలేరు మున్సిపల్ పరిధిలోని 182 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల వివరాలను పరిశీలించి బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఇంటింటికి తిరుగుతూ ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని, పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని కోరారు . ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎంతమంది పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.వారిలో 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు, వారి వద్ద నుండి సేకరించిన ధ్రువీకరణ పత్రాలు తదితర వివరాలను ఆరా తీశారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తహసీల్దార్ పల్నాటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్, బూతు లెవల్ అధికారులు ఝాన్సీ, పుష్పలత,శ ఫాతిమా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైన సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పెద్ద కందుకూరు, గౌరాయపల్లిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానందుతున్నాయని బియ్యం, పప్పులు ధరలు కొండెక్కాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 ఎన్నికల సందర్భంగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఆచరణలో శూన్యమన్నారు. కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభాలు కట్టబెట్టే విధానాలు తీసుకొస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని 2006 అడవి హక్కుల చట్టం ప్రకారం 11. 5 లక్షల ఎకరాలకు హక్కు పత్రాలు ఇస్తామని కేవలం నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, పెద్ద కందుకూరు సర్పంచ్ బీమగాని రాములు, నాయకులు కాల్లేస్వామి, జోగు యాదగిరి, జమ్ము వెంకటేష్, జమ్ము శంకర్, జోగు శ్రీనివాస్, కాల్లే చిన్నస్వామి, వడ్లకొండ బిక్షపతి, నేరేడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్:ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా విమర్శించారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరుస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రయివేట్‌పరం చేస్తుందన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెను భారం మోపుతుందని విమర్శించారు.గృహలక్ష్మీ పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లం ఉత్తరయ్య, గుణమోని రాములు, కలకుంట్ల శివ, నెల్లికంటి నర్సింహా, బుడ్డ శ్రీనివాస్, జాజుల బిక్షపతి, జానీ, బోదుల రాములు, మహిళలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర నిత్యావసర ధరలను పెంచిన మోడీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు పట్టణంలోని కాటమయ్యబస్తీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో 9 ఏండ్లుగా పరిపాలన వెలగబడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఇతర నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని చెప్పారు. ప్రతి ఏటా రెండు కోట్ల కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రజలను నమ్మించిన నరేంద్ర మోడీ పరిపాలనలో దేశంలో ఇప్పటివరకు ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందని దీనికి నరేంద్ర మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీనాయకులు గణగాని. మల్లేష్, మొరిగాడి. అంజయ్య, మొరిగాడి. లక్ష్మణ్, మిట్ట .శంకరయ్య,మొరిగాడి. పృథ్వి ,కిష్టయ్యఅయిలీ. అంజమ్మ, మోడీ గాడి. దేవేందర్, నరసింహ బాబు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : కేంద్రంలో నరేంద్ర మోడీ రోజురోజుకు నిత్యావసర వస్తువులు గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ విమర్శించారు. శనివారం పట్టణంలోని తారకరామా నగర్ లో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర రూ. 800 వరకు పెంచిరూ. 200 తగ్గించి గొప్పలు చెప్పుకోవడాన్ని ఎద్దేవా చేశారు. పట్టణంలోని 700 సర్వే నెంబర్‌లో ఇండ్ల పట్టాలిచ్చి స్థలాల పొజిషన్ చూపించలేదన్నారు. వెంటనే స్థలాలను చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, వల్లాస్ అంజయ్య, జిన్నా రాములు, సీతమ్మ, హేమలత, భాగ్యమ్మ వల్లాస్ జంగమ్మ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలను నిరుద్యోగము ఉపాధి కూధింపులకు వ్యతిరేకంగా కేంద్ర కమిటీలో పిలుపులో భాగంగా ముస్త్యాలపెల్లి ,చీమలకొండూరు, అనాజీపురం గ్రామాలలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ,పెట్రోల్ ,డీజిల్ గ్యాస్ ధరలను రోజురోజుకు పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరు మల్లేశం, పల్లెర్ల అంజయ్య ,మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శులు బోడ ఆంజనేయులు, కళ్లెం లక్ష్మీనరసింహ, ఏదునూరి వెంకటేష్, బుచ్చపతి బాలయ్య సభ్యులు బొల్లెపల్లి పరమేష్, పసనాది రామచందర్, బాల నరసింహ ,రావుల పోశాలు ,వడ్డే జమదాగిని, పసనాది రాజు, రావుల కిష్టయ్య, నరసింహ ,పాండులు పాల్గొన్నారు.

రామన్నపేట : కల్వర్టు లేక శోభనాద్రి పురం గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కల్వర్టు నిర్మించాలని సీపీఐఐ(ఎం) పార్టీ మండల కమిటి సభ్యులు ఎం డి రషీద్ డిమాండ్ చేశారు. శని వారం మండలంలోని శోభ నాద్రిపురం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యంలో గ్రామ నాయకులతో కలసి నిరసన తెలిపి అనంతరం ఆయన దారిలో కల్వ



నీరుతో గుంతమయం కావడంతో మోకాళ్ళ లోతుకు నీరు నిలిచి ఉండటంతో అంతిమయాత్రలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనె కల్వర్టు నిర్మించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి, కొమ్ము అంజయ్య, తాడూరి క్రిష్ణ, బొడిగె మల్లయ్య, బొడిగె వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి విమర్శించారు. పెరుగుతున్న ధరలకు నిరసనగా శనివారం మండల పరిధిలోని గోకారం, మొగిలి పాక, వెలువర్తి, కేర్చిపల్లి, సుంకి శాల, గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ధరలను అదుపు చేస్తామని, నిరుద్యోగాన్ని తొలగిస్తామని అనేక హామీలు ఇచ్చి నేడు వాటిని విస్మరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, కందాడి సత్తిరెడ్డి, కొండే కిష్టయ్య, కవిడే సురేష్, శాఖ కార్యదర్శిలు,గూడూరు వెంకట్ నర్సింహ రెడ్డి, దయ్యాల సత్యరాములు, గుండెపురి నరసింహ,కండగట్ల సాయిరెడ్డి,మొగిలిపాక జంగయ్య,కుచిమల్ల కిష్టయ్య,లోడే మల్లేశం,కల్కురి రాంచంద్రు,మంగ పాండు,గాడిపల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

సూరెపల్లిలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన



- పూజలు చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండల పరిధిలోని సూరెపల్లి దాసరి కాలనీలో పునర్ నిర్మించిన ముత్యాలమ్మ గుడిలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడి,పంటలు పుష్కలంగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి శాలువాలతో సన్మానించారు. అనంతరం గ్రామస్తులకు సైతం సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సబ్యూరు బీరు మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, కేశవపట్నం రమేష్, గ్రామ సర్పంచ్ బొడ్డు లక్ష్మి మైసయ్య, ఉప సర్పంచ్ కాసుల పాండురంగం గౌడ్, ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ సర్పంచ్ కునూరు అండాలు అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణను త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రోడ్డు విస్తరణ పనులను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చెబుతూ విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను, 33 మందికి రూ. 09 లక్షల రూపాయాల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అంతకుముందు మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో పది లక్షల రూపాయలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచులు బందెల యాదయ్య, ఎడ్ల మహేందర్ రెడ్డి, గుత్త నరసింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, కోళ్ల స్వామి, మెట్టు మహేందర్ రెడ్డి, ఉప్పు ప్రకాష్, చెరుకు సోమయ్య, కాటేపల్లి సిద్ధమ్మ ముత్యాల సుజాత, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, గాదె పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చాలి

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు పట్టణం గతంలో గ్రామపంచాయతీ గా వున్నప్పుడు, గ్రామ పంచాయితీ మినరల్ వాటర్ ప్లాంట్ లను నిర్వహించారు. పట్టణ ప్రజలకు అతి చౌకగా తాగునీరు సరఫరా చేసేవారు. మునిసిపాలిటీగా మారాక నిబంధనల పేరుతో ప్రభుత్వ మినరల్ వాటర్ ప్లాంటులను మూసివేశారు. అందులోని విలువైన పరికరాలను ఇష్ట రాజ్యాంగ మునిసిపల్ అధికారులు అమ్ముకొని జేబులు నింపుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో వీధికో వాటర్ ప్లాంట్ వెలిసింది, ఎలాంటి అవగాహనా లేని వారు కూడా వీటిని నిర్వహించడం, వాటికి మునిసిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు లేకున్నా పట్టించుకోక పోవడంతో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదు. విచ్చలవిడిగా కెమికల్స్ కలుపుతూ కలుషితమైన నీటిని ప్రజలకు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యం తో



చెలగాట మాడుతున్నారు. ఆలేరు పట్టణం లో గల వాటర్ ప్లాంటులలో ఏ ఒక్క దానికి అటు ప్రభుత్వం నుండి, ఆలేరు మునిసిపాలిటీ నుండి, అనుమతులు లేవని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు.రెవిన్యూ అధికారులు అనుమతి లేని బోర్లు వేసిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నాణ్యత లేని నీటిని సరఫరా చేస్తున్న వాటర్ ప్లాంట్ లపై ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు నాణ్యమైన నీటి సరఫరా చేసేటట్టు చర్యలు తీసుకోవలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ఆలేరు రూరల్



మహిళలు ఆర్థికంగా ,రాజకీయంగా ఎదగాలంటే ఉపాధి అవసరం అందుకు మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలో కొల్లూరు గ్రామంలో జనగాం సుశీల దేవి నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా 80 వేలు విలువ చేసే మహిళలకు ఐదు కుట్టుమిషన్లను , రెండు జూట్ పిక్ మిషిన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చుట్టూ పక్కల గ్రామాల మహిళలు కుట్టు మిషన్ నేర్చుకోవడానికి కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా టేబుల్స్, కుర్చీలు వివిధ ఫర్నిచర్ అందుబాటులో ఉంచామన్నారు. మహిళలు కుట్టు మిషన్ నేర్చుకున్న తర్వాత ఉపాధి కూడా దొరుకుతుందని పేర్కొన్నారు .మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే అన్ని రంగాల్లో రాణించాలని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక మహిళలు యువతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందు ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ సంస్థ కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారాణి ,మాజీ ఎమ్మెల్యే జెడ్పి ఫ్లోర్ లీడర్ కుడుదుల నాగేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ,ఆలేరు మొదటి వార్డు కౌన్సిలర్ చింతలపల్లి సునీత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కోటగిరి జయమ్మ ,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ పాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శంకరయ్య వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలి



భువనగిరి రూరల్:వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలనులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 18 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం సందర్శించి మాట్లాడారు. సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకురాల్లు దనమ్మ, కవిత, నిర్మల, మమత, చంద్రకళ,మాధవి, జయశ్రీ,నాగలక్ష్మి, పరోజ్జు పాల్గొన్నారు.

రామన్నపేట :పెరుగుతున్న ధరలతో పేదల బ్రతుకులు చిద్రమవుతున్నాయని, అధిక ధరలతో కేంద్ర, రాష్ట్ర పాలకులు పేదలపై పెనుభారాలు మోపుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం విమర్శించారు. ఆ పార్టీ ఆద్వర్యంలో శనివారం మండలంలోని దుబ్బాక, ఎన్నారం, వెల్లంకి, కక్కిరేణి, నీర్నేంల, శోభనాద్రిపురం గ్రామాల్లో నిరసన నిర్వహించారు. దుబ్బాక లో కూరగాయల దండతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు అగాథంలోకి నెట్టబడుతున్నాయ న్నారు. పెట్రోల్, డిజిల్, గ్యాస్, వంటనూనె, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ 4న తహసీల్దార్ కార్యాల యం ముందు నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రవ ంలో జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహ్మా చారి, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, మాజి వైస్ ఎంపిపి పబ్బతి లింగయ్య, మండల కమిటి సభ్యులు యండి రషీద్, మేడి గణేష్, వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నగేష్, గోగు లింగస్వామి, ఆవనగంటి రవిందర్, గుండాల భిక్షం, కన్నెబోయిన యాదయ్య, గట్టు నర్సింహ్మా, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

వట్టె జానయ్య యాదవ్ పై కేసులు ఎత్తివేయాలి

నవతెలంగాణ -రామన్నపేట

వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహా యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన బిడ్డగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నాడనే, ఉద్దేశంతో అగ్రవర్ణాలకు చెందిన మంత్రి జగదీశ్ రెడ్డి జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు పెట్టి, కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని లేనియడల మంత్రి జగదీశ్ రెడ్డి బహుజనుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. బహుజనుల బిడ్డల ఓట్లు వేస్తేనే జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రి అయ్యారు అనే విషయం మరిచిపోవద్దునీ ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లి మల్లయ్య యాదవ్, మండల అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధ్యక్షులు గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, కోశాధికారి గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవాలి

మోత్కూరు:మహిళలు, విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవాలని, అప్పుడు ఆరోగ్యపరంగా అన్ని సమస్యలను అధిగమించవచ్చని జెండర్ స్పెషలిస్ట్ నిఖిత అన్నారు. మహిళా సాధికారిత కార్యక్రమంలో భాగంగా శనివారంమోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కేంద్రం 1లో గర్భిణీలు, బాలింతలు, స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పోషణ అభియాన్ పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, లేనిపక్షంలో బలహీనతతో ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని, సూచనలు, సలహాలు పాటించాలని కోరారు.విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.మంగమ్మ, భార్గవి, మనీషా, అంగన్వాడి టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌హెచ్‌ఎం స్కీం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

భువనగిరిరూరల్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న అల్ క్యాడర్స్ ఉద్యోగులందరినీ షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి .ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 3వ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట కార్మికులు తమ విధులను బహిష్కరించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 15,000 మంది ఉద్యోగులు 20 ఏండ్ల నుండి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కామ్రాన్, వినోద్, దుర్గ, సౌజన్య మధు, శ్రీదేవి, రమేష్, సరిత, భార్గవి, శిరీష, ఉదయశ్రీ పాల్గొన్నారు.

పీజీ ఎంట్రన్స్‌లో సత్తా చాటిన ఆర్మీ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ -బీబీనగర్

రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకులను తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ ఆర్మీ భువనగిరి విద్యార్థులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్ .పాండురంగశర్మ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఫలితాలను వంద లోపు ర్యాంక్ సాధించిన విద్యార్థులను అభినందించారు. వారిలో లైబ్రరీ సైన్స్ బట్టు మమత 9వ ర్యాంకు, డి. స్వాతి 26 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.అలాగే జి.చతుష్ట 41వ ర్యాంకు ఏ.నికిత ఇంగ్లీష్ సబ్జెక్టులో 79 సాధించినట్లు తెలిపారు సైకాలజీ సబ్జెక్టులో హర్షిత 43 ర్యాంకు సాధించగా సిహె చ్.నందిని 86వ ర్యాంకులు సాధించిందని, ఆలగే జువాలజీ సబ్జెక్టులో ఏ .భవాని 63వ ర్యాంక్ కంప్యూటర్ సైన్స్ లో అమూల్య 35వ ర్యాంకు సాధించారు. ఎంకామ్ నందు నాగార్జున తేజస్వి 81వ ర్యాంకు సాధించారు. సందర్భంగా సి యు ఈ టి ఎంట్రన్స్ ద్వారా దేశస్థాయిలో ఉత్తమ యూనివర్సిటీలో స్థానాలు సంపాదించిన విద్యార్థులు వారిలో ఎంబిఏ కు సెంటర్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు పాండిచ్చేరి లో సీటు సాదించిన బి. లక్ష్మీప్రసన్న, కెమిస్ట్రీ సబ్జెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక, డిల్లీ, పాండిచ్చేరి నందు సీట్ల ను డి.దీక్షితయాదవ్, ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ది ఆంధ్ర ప్రదేశ్ లో స్థానం సంపాదించిన ఏ. భవాని, ఎన్‌ఐటి కురుక్షేత్ర మ్యాథమెటికల్ స్టాటిస్టిక్స్ లో సిటును సాధించిన వై. నికిత, ఐఐఎం రాయపూర్ ,జమ్మూ, సంబల్పూర్ ,భూపాల్ ,వైజాగ్, నందు సీటు సాధించిన జి.స్పందన,తో పాటు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ,వైస్ ప్రిన్సిపల్ ఝాన్సీ, అధ్యాపకులు అభినందించారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం 389వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి గుర్రంసిద్ధిరాములు, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్లకొమురయ్య, బల్లనరహరి సామలభాస్కర్, బొమ్మనరేశ్ ,ఎలగందులశ్రీనివాస్, చెన్నూనర్సింగరావు ,ఎడ్ల శ్రావణ్, బల్లబలరాజు, పిట్టలసాయిలు, గణపురంనర్సింహులు, నెరల్లభద్రయ్య, లెల్లెపాటి పాపిరెడ్డి, యం.డి.హుషేన్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచి పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో యాదవ సత్రం నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ -యాదగిరి గుట్ట



అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్,జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ యాదగిరిగుట్టలో యాదాద్రి యాదవ సత్రం నిర్మాణం కోసం 2 ఏకరాల స్థలాన్ని కొనుగోలు చేశారని దాంట్లో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు త్వరలోనే నిర్మాణ పనులు జరుగుతాయని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ తెలిపారు. శనివారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి కోసం దేశంలో వందల సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెద్ద సంస్థ అఖిల భారత యాదవ మహాసభ అన్నారు. ఈనెల 6న గుట్ట లో నిర్వహించే యాదవ మహాసభ మండల కమిటీ సమావేశానికి గ్రామాల నుండి యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయినఅయోధ్య యాదవ్,విద్యావంతుల వేదిక నాయకులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ,పెరబోయిన నర్సింహులు,యాదవ సంఘం నాయకులు ముక్కర్ల సతీష్ యాదవ్ ,బండ అనిల్ యాదవ్ ,ముక్కార్ల రాజశేఖర్ యాదవ్, బండ ప్రేమ్ యాదవ్ ,వల్లాల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దశరథకు ఘన సన్మానం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల దశరథ కి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు జనగాం ఉపేందర్ రెడ్డి ,బీర్ల ఐలయ్య శనివారం నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసిల్దార్ వీరాబాయి తెలిపారు శనివారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకొని వారు ఈనెల 3 వరకు గ్రామాల్లో బూత్ లెవెల్ అధికారుల వద్ద 6 ఫారం ఓటు నమోదు చేసుకోవాలన్నారు తప్పులను సరి చేసుకోవడానికి 8ఫారం నింపాలని ఈనెల 19 వరకు సవరణలు చేసుకోవాలని సూచించారు అన్ని గ్రామాలలో ఓటు నమోదు కలిగి ఉన్నారని అక్కడక్కడ మిగిలిన వారు ఈ అవకాశాన్ని చదువేగం చేసుకోవాలని సూచించారు ఓటు నమోదులో తప్పులు ఉన్నట్లయితే సరిచేసుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రాత్రికి రాత్రే.. జంప్పు

- సిద్ధాంతాలు ఆశయాలు లేవు
- అందరూ అభివృద్ధి జపమే
- విందులు, వినోదాలు పర్యటనలకు ప్రణాళికలు



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ పార్టీల నాయకులు రాత్రికి రాత్రి తమ పాత కండువాలను తీసి కొత్త కండువాలను వేసుకుంటున్నారు. తమ సిద్ధాంతాలను ఆశయాలు పక్కకు పెడుతున్నారు. అభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నట్లు ప్రకటనల వర్షం కురిపిస్తున్నారు. నిన్నటిదాకా అభివృద్ధి జరగలేదని రోడ్డెక్కిన నాయకులే నేడు అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నట్లు చెబుతున్నారు. ఒకరు బాధ పెట్టారని, అభివృద్ధి జరగడం లేదని, కార్యకర్తల మనోభావాల్లో మనసులో పెట్టుకొని తను త్యాగం చేస్తున్నట్టు చెప్పుకొస్తున్నారు. గల్లీ కార్యకర్త నుండి జిల్లా నాయకత్వం వరకు పార్టీలు మారుస్తానే ఉన్నారు. పార్టీ నుండి వీడుతున్నందుకు బాధ పడుతున్నట్లు ప్రజా సంక్షేమం కోసం ప్రజల పక్షాన నిలబడదామని, తనకి ఇష్టం లేకుండా పార్టీలు మారుతున్నట్లు సమావేశాలు పెట్టి రాత్రి కి రాత్రి జిల్లాలో పార్టీలు మారుతున్నారు. ఆలేరు భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులు తమ క్యాడర్ను పెంచుకోవడానికి వివిధ పార్టీలో ఉన్న నాయకులను తమ పార్టీలో కలుపుకోవడానికి పలు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకోసం ప్రత్యేకమైన టీములను ఏర్పాటు చేసుకున్నారు. పార్టీల కార్యకర్తలు నాయకులతోపాటు ఏ పార్టీలో లేని వ్యక్తులను చేర్చుకోవడానికి కృషి చేస్తున్నారు. వివిధ పార్టీల్లో ఇతర పార్టీలు నాయకులు చేరుతున్నారని అబద్దపు ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. సొంత పార్టీలోనే వారిపై అపనమ్మకము కలిగి పార్టీని వీడే విధంగా కుట్రలు కుతంత్రాలు పండుతున్నారు.

విందులు, వినోదాలు పర్యటనలకు ప్రణాళికలు

విందులు, వినోదాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలకు పర్యటన నిమిత్తం తీసుకెళ్లే అవకాశాలున్నాయి. గతంలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల ద్వితీయ శ్రేణి లేక పేరు ఉన్న వ్యక్తులు పార్టీలో చేరితే ఢిల్లీ, ముంబాయి, గోవా ,చెన్నై, బెంగళూరు, త్రివేండ్రం రాష్ట్రాలకు విమానాలలో, ప్రత్యేక వాహనాలలో తీసుకెళ్ళిన చరిత్ర ఉంది. అది నేడు పునరావృతం కానున్నది. ప్రస్తుతం భువనగిరి నియోజకవర్గంలో కమ్యూనిస్టులు మినహా, ఏ పార్టీ అభ్యర్థి అయినా సుమారుగా 100 కోట్లకు పైగా ఖర్చులు పెట్టగలిగే సామర్థ్యం ఉంటేనే బరిలో ఉండే అవకాశం ఉంది. భువనగిరికి ఇప్పటికే బెంగళూరు బ్యాచ్ అనే పేరు ఉంది. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పెడుతున్న బాధలను తట్టుకోలేక తను కాంగ్రెస్ పార్టీ మారుతున్నట్టు మాజీ డిసిసి అధ్యక్షు లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మూడు సమావేశాలు పెట్టి మంత్రి జగదీశ్వర్ రెడ్డి తో కలిసి కెసిఆర్ సమక్షంలో కారులో ఎక్కారు. తన అనుచర గణాన్ని ఒక్కొక్కరుగా హైదరాబాదుకు పిలిపించుకొని మంతనాలు జరిపి టిఆర్ఎస్ లో చేరే విధంగా కృషి చేస్తున్నారు. బిజెపి కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, వార్డు అధ్యక్షులు అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నట్లు ప్రకటించి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి వారంలో ఏదో ఒకచోట సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ సమావేశంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు పలువురు పార్టీలో చేరుతున్నట్లు ప్రకటనలు ఇస్తూనే ఉన్నారు. కెసిఆర్ బీసీలకు అన్యాయం చేశాడని పలువురు బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. భువనగిరి మండలం బిబినగర్ మండలాల నుండి టిఆర్ఎస్ బీసీ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ దక్కుతుందో లేదో అని ఆయా అంశాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండే అయారాం గయ్యారాం అనే చందంగా పార్టీలు మారుతున్నారు. పార్టీలు మారడం వెనుక పెద్ద ఎత్తున ధన ప్రభావం, ఇతర ప్రలోభాలు ఉన్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ఎలక్షన్ ముందు అయితే డబ్బులు తక్కువ వస్తాయని ముందస్తు చేరితే డబ్బులు ఎక్కువ వస్తాయని కిందిస్థాయి నాయకత్వం తన అనుచర గణంతో ఒక పార్టీ నుండి మరొక పార్టీలో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సిద్ధాంతాలపై నిలబడ్డ కమ్యూనిస్టు లు పార్టీలు మారారని వారి కోసం సమయం వృథా చేసుకోవద్దని ఎమ్మెల్యే గా పోటీ చేసే అభ్యర్థులు తమ పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులకు చెప్తున్నారు. కొందరు తమ పార్టీలో ఉన్న నాయకత్వాన్ని పై అలిగి ఇతర పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్న వారి సంఖ్య ఉంది.

గో..పీ..లు చాలామంది ఉన్నారు.

రానున్న శాసనసభ ఎన్నికలలో వివిధ పార్టీల్లో చేరడానికి గోడమీది పిల్లుల పలు పార్టీల నుండి ద్వితీయ నాయకులు ఇతర పార్టీలో చేరడానికి చాలామంది యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య టిఆర్ఎస్ డిసిసి అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ ప్రత్యేక దృష్టి పెట్టి ఇతర పార్టీల నాయకులను తమ పార్టీలో చేర్చాకోవడానికి కృషి చేస్తున్నారు గతంలో, ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీ, మాజీ ఎమ్మెల్యేలుగా పనిచేసి, వారిని బుజ్జగింపులు చేస్తున్నారు.



ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

- పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములను పట్టాదారు పాస్ బుక్కులివ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మిగులు భూములను భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని, పేదలు గత 30, 40 ఏండ్లుగా కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములు అన్నింటికీ నూతన పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక జిల్లాల్లో వందల ఎకరాల ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున ఉన్నాయని వాటిని ప్రభుత్వం ఎందుకు భూమిలేని పేదలకు పంచడం లేదని ప్రశ్నించారు. రాచకొండ భూములు, చౌటుప్పల ప్రాంతంలోని కాందిశీకుల భూములు, ఘాటు కంచ భూములు, ఆనాడు దిల్ సంస్థకు ఇచ్చిన భూములు, డిఫారెస్ట్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని వాటిని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. రాచకొండ భూములలో వందలాదిమంది దళిత, గిరిజన, పేదలు గత 70 , 80 సంవత్సరాలుగా సాగు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని వారందరికీ గతంలో పట్టా సర్టిఫికెట్లు, పాసుబుక్కులు ఇచ్చారని తెలిపారు. మరి ఈ ప్రభుత్వం ఎందుకు వారికి నూతన పాసుబుక్కులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అందరికీ నూతన పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలలో విధించిన భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కోనేరు రంగారావు భూ కమిషన్ చెప్పిన విధంగా రాష్ట్రంలో వివిధ రకాల భూములను భూమిలేని ప్రతి పేద కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున పంపిణీ చేయొచ్చని సూచన చేయగా దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. వేలాది ఎకరాలు పడవపెట్టిన వెంచర్లను వెంటనే ఇండ్ల నిర్మాణం అన్న చేయాలని లేకపోతే పేదలకు సాగుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఆ భూములను పనిలోకి తేకపోతే సంఘం ఆధ్వర్యంలో జెండాలు పాతి పేదలకు పంచుతామని హెచ్చరించినారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం అమలు కోసం ఈనెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల ఎదుట, 12న లేబర్ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 20న మహిళా కూలీలు సమస్యల పరిష్కారానికి, వారిపై జరుగుతున్న దాడులు, లైంగికదాడులకు వ్యతిరేకంగా, వృత్తిపరంగా వస్తున్న వివిధ ఇబ్బందులు తదితర సమస్యలపై అవగాహన కల్పించడానికి, పోరాట కార్యక్రమాలు రూపొందించడానికి జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో మహిళా కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు కిషన్, బొజ్జ బాలయ్య,సిలువేరు ఎల్లయ్య దొడ్డి బిక్షపతి, వల్లంబట్ల శ్రీనివాస్ రావ్, ఎర్ర ఊషయ్య, కొండాపురం యాదగిరి, రాపోతు పద్మ , బొమ్మకంటి లక్ష్మి నారాయణ, బొల్లెపల్లి కిషన్, చింతకాయల నర్సింహ్మా, మానె సాలయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే బుద్ధి చెపుతాం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- చిల్లాపురంలో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్తామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం మండలంలోని చిల్లాపురం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం పథకాలను సొంత కార్యకర్తలకు ఇస్తున్నారని నిజమైన అర్హులకు పథకాలు అందక అన్యాయం జరుగుతుంద న్నారు. ఎంతో ఆశతో దరఖాస్తు చేసుకుంటే చివరికి కార్యకర్తలకే పథకాలు అందించడం పట్ల సామాన్య ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ లబ్ది చేకూరా విధంగా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, సిహెచ్.బిక్షం, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అండగా మిషన్ వాత్సల్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తల్లిదండ్రులను కోల్పోయి, అయినవాళ్ల చూడక, నిరాదరణకు గురై, నిరాశ్రయులైన పిల్లల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకం అమలుచేస్తోంది.దాని పేరే 'మిషన్ వాత్సల్య'. ఈ పథకం ద్వారా 18 ఏండ్లలోపు అనాథ పిల్లలకు ప్రతినెలా 4,000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నారు.

అర్హులెవరంటే...... !

మిషన్ వాత్సల్య పథకానికి గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షికాదాయం రూ.72,000కు, పట్టణ ప్రాంతాల్లో వార్షికాదాయం రూ.96,000కు మించని, తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలలు, వితంతువుల పిల్లలు, విడాకులు తీసుకున్న దంపతుల పిల్లలు, తల్లిదండ్రులు కోల్పోయి ఇతర కుటుంబాల్లో నివసిస్తున్న పిల్లలు, ఒంటరి మహిళల పిల్లలు, 6



-18 ఏండ్లు కలిగి రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలలో కాకుండా ఇతర ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్న పిల్లలు అర్హులు.

కావాల్సిన పత్రాలు..!

జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, తల్లి ఆధార్‌కార్డు, తండ్రి ఆధార్‌కార్డు, తల్లి లేదా తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం, మరణానికి కారణం తెలిపే పత్రాలు, బాలుడు లేదా బాలిక సంరక్షకుడి (గార్డియన్) ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా బియ్యం కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బాలుడు లేదా బాలిక పాస్‌పోర్టు సైజుఫొటో, స్టడీ సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకుడితో జాయింట్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తు ఫారానికి జత చేసి దగ్గరలోని అంగన్వాడీలకు అందజేయాలి.ఇతర వివరాలకు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రాన్ని సంప్రదించాలి.

వీలైనంత త్వరగా దరకాస్తులు అందచేయాలి-సీడీపీఓ కిరణ్మయి



ఇప్పటికే అంగన్వాడీల ద్వారా దరకాస్తులు స్వీకరించి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తున్నాం. అర్హులైన వారు తమ దగ్గర ఉన్న పత్రాల ప్రతులతో వీలైనంత త్వరగా దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో దరఖాస్తు ఫారాన్ని అందచేయాలి.ఏవైనా పత్రాలు సిద్దంగా లేకపోతే వెరిఫికేషన్ సమయానికి సిద్ధం చేసుకోవచ్చు.

ఆయకట్టు పరిధిలో వరి సాగుపై సడలుతున్న ఆశలు

- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కృష్ణా పరివాహక ప్రాంతంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండలేదు.ఫలితంగా ప్రాజెక్టు పరిధిలోని కుడి, ఎడమ కాలువల కింద సేద్యం కావల్సిన 23 లక్షల ఎకరాల సాగు ప్రశ్నార్ధకంగా మారింది.ఎగువన శ్రీశైలంల ప్రాజెక్టులో నీళ్ల ఉన్నందున కొంత మేరకు శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.ముఖ్యంగా ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలో వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. 20 ఏండ్ల కింద పరిస్థితులు తిరిగి రాబోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆయకట్టు భూములు ఈ సీజన్‌లో బీడు భూములుగా మారే పరిస్థితి కనిపిస్తుంది. ఈ ఏడాది వర్షాకాలం సీజన్ ప్రారంభమైన జూన్ నెల నుండి నేటి వరకు నల్లగొండ జిల్లావ్యాప్తంగా సగటు వర్షపాతం నమోదు కాలేదు.ముఖ్యంగా సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో హాలియా, నిడమనూరు, పెద్దవూర,మిర్యాలగూడ,గరిడేపల్లి ,నేరేడుచర్ల,హుజూర్‌నగర్, కోదాడ, మునగాల మండలాల వ్యవసాయ పంటలు పూర్తిగా సాగర్ నీటి విడుదలపై ఆధారపడి సేద్యం చేస్తుంటారు.ఆగస్టు నెల చివరిగా వస్తున్న సరైన వర్షాలు కురువకపోవడంతో భూగర్భ జలాలు కూడా పెరగలేదు. చెరువులు, కుంటలు నిండిన పరిస్థితి కూడా లేదు .ఏ విధంగా ఖరీఫ్‌లో వ్యవసాయం చేయాలో అర్థం కాక ఆలస్యంగా నైనా నీరు వస్తుందని ఆశతో 70 శాతం మంది రైతులు దుక్కులు దీన్ని వదిలివేశారు.30 శాతం మంది రైతులు బావులు,బోర్ల కింద నాట్లేసినా భూగర్భజలాలు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ప్రస్తుతం వేసిన వరి నాట్లు ఎండిపోతున్నాయి.కనీసం 10 నుండి 15 రోజులకొక సారైనా సాగర్ నీటిని విడుదల చేసి వేసిన



పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం నీటి విడుదలపై నిర్ణయం తీసుకోకపోయినట్టయితే వేసిన 30శాతం పంటలు కూడా ఎండిపోయి రైతులు అప్పుల పాలు కావడమే కాకుండా ఆయకట్టు పూర్తిగా ఎడారిగా మారనుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సాగర్‌లో 480 అడుగుల నీరు ఉన్నప్పుడే నీటిని విడుదల చేశారని, ప్రస్తుతం 518 అడుగుల నీరు ఉన్నప్పటికీ కూడా వారబందీ ప్రకారం కూడా నీటిని విడుదల చేయడం లేదని రైతులు తమ ఆవేదనను ప్రజాప్రతినిధుల దగ్గర తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా నేటి పారుదల శాఖ అధికారులు ఆయకట్టు పరిధిలోని స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సమావేశమై నీటిని వారబందీ ప్రకారంగా విడుదల చేయించి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే సీపీఐ(ఎం),సీపీఐ వామపక్ష పార్టీలు సాగర్ నీటిని విడుదల చేసి అధికారులకు,ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నేటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని రైతులు కోరుతున్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణం 11వ వార్డ్ బొమ్మాయిపల్లి లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థను, మహిళా భవనాన్ని , యాదవ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను వార్డులో ఎస్సీ కాలనీ వైకుంఠధామం లో నూతనంగా నిర్మించిన స్నానపుగదులను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ .. గత మున్సిపల్ ఎన్నికల్లో ఈ వార్డుకు ఇచ్చిన హామీలని నెరవేర్చము అని 11వార్డ్ బొమ్మాయి పల్లి లో ఎక్కువమంది వ్యవసాయం మీద ఆధారపడిన రైతాంగం ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని గతంలో ఇక్కడ రైతులు సాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడేవారని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టు ల ద్వారా, మిషన్ కాకతీయ పథకాల ద్వారా ఆ సమస్య తీరిందన్నారు. త్వరలో బస్వాపూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసుకొంటామన్నారు. మరోమారు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థలు చెందిన జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ పరిశీలించారు. శనివారం నల్లగొండ నియోజకవర్గ కేంద్రంలోని నల్లగొండ పట్టణంలో జిల్లా పశు సంవర్ధకశాఖ కార్యాలయ సముదాయంలోని పోలింగ్ స్టేషన్లు 83, 84, 85లను, మిర్యాలగూడ రోడ్‌లో గల ఆదిత్య పాఠశాలలో ఏర్పాటు చేసిన 170 పోలింగ్ స్టేషన్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరిని ఓటరుగా నమోదు చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపెయిన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయేవారందరు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక ఓటర్ క్యాంపెయిన్ లో బి ఎల్ ఓ లు అందుబాటులో ఉంటారని, కావున నూతన ఓటరు నమోదుకు ఫారం 6, తొలగింపు కొరకు ఫారం 7, సవరణలకు కొరకు ఫారం 8 ద్వారా అర్హులందరు సంబంధిత పోలింగ్ స్టేషన్ బీఎల్‌ఓను సంప్రదించి ధరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్.రవి, తహశీల్దార్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్:ఎన్నికల్లో ఓటు హక్కు వజ్రాయుధమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చూడాలన్నారు. అదేవిధంగా మృతి చెందిన వారిని ఓటర్ జాబితా నుండి తొలగించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్, సిబ్బంది, బీఎల్వోలు ఉన్నారు.

నాగారం :నూతన ఓటు హక్కు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపెయిన్‌ను శనివారం సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నాగారం మండలకేంద్రం,వర్ధమానుకోట బూత్‌లను తనిఖీ చేసి మాట్లాడారు.యువతకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి ఓటు హక్కు నమోదును 100శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ అవకాశాన్ని నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకునే యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్స వెంకన్న, బూత్ లెవెల్ సిబ్బంది ఉన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

లోక్‌అదాలత్‌లో రాజీ ద్వారా ఇరుపక్షాలకు న్యాయం జరుగుతుందని రాజీమార్గమే రాజమార్గమని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు శనివారం స్థానిక కోర్టుహాలులో విలేకర్లతో ఆయన మాట్లాడారు. కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరుపక్షాల మధ్య కక్షపూరిత వాతావరణం తొలగిపోయి స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు.లోక్‌అదాలత్ జారీ కాబడిన అవార్డుపై అప్పీలు చేసుకునే అవకాశం లేదన్నారు.పరిష్కారమైన కేసులకు వారు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజులను కూడా కక్షిదారులకు చెల్లిస్తామన్నారు.ఈ నెల 9న జాతీయ మెగా లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .దొంగతనం కేసులో కూడా ఫిర్యాదుదారుడు ఇష్టపడితే రాజు చేసుకోవచ్చున్నారు.2000 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.లోక్‌అదాలత్ అవార్డు సివిల్ కోర్టు డిగ్రీతో సమానమన్నారు. మెగా లోక్‌అదాలత్ విజయవంతం చేయాలనిన్యాయవాదులు ,పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది శ్యామ్‌కుమార్, సుశీల, తాటి భాస్కర్‌రెడ్డి, జబ్బార్, సోహెల్,సైదానాయక్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

భువనగిరి:భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుందారపు కృష్ణ చారి సతీమణి అమృత మృతిచెందింది. కుటుంబాన్ని శనివారం జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,జెడ్పీటీసీ బీరు మల్లయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు పగిడిమర్రి వీరేశం , ఎండి సాజిద్ , యాట కుమార్ , డొప్పు వెంకటేష్ , బచ్చు వెంకటేష్ , ఎండి మసూద్ , ఆయూబ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లాకేంద్రంలోని మహాత్మా జ్యోతిభాపూలే పురుషుల డిగ్రీ కళాశాల లోని ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ సుభాషిణి శనివారం ఒఎక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం నుండి మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థ సొసైటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో బీఎస్సీ కంప్యూటర్స్ నాలుగు సంవత్సరాలు, బీఏ (ఈహెచ్‌పి), బీకాం (సి ఎ), బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (బి జెడ్ సి) కోర్సు లలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు భోజనం, హాస్టల్ వసతి, నోట్ బుక్స్, యూనిఫామ్ ఉచితంగా అందజేయబడునని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిభా పూలే స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ ఎస్ఓఈ (బి) నందు అందజేయగలరనీ, 8897543021 నెంబర్‌ను సంప్రదిచగలరని, ప్రవేశాలకు అప్లికేషన్ చివరి తేదీ ఈ నెల 31అని తెలిపారు.

పేదలకు ఇంటి స్థలాలివ్వాలని ధర్నా

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్కా వెంకటేష్ మాట్లాడుతూ అర్హులైన పేదలు అనేక సంవత్సరాల నుండి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీరప్ప గుడి దగ్గర ఇంటి స్థలాలు మిగిలిన అర్హులకు ఇవ్వాలని పేదలను ఆదుకోవాలని కోరారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీనాయకులు చౌడబోయిన.పరుశరాములు, తెడ్డు. ఆంజనేయులు, కిష్టయ్య అందాలు, లక్ష్మి, పువ్వులమ్మ, జంగ సరళ ,తుమ్మ. నాగమణి, బాలమణి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రెబెల్స్ పోటు

- ఉమ్మడి జిల్లాలో సగానికి పైగా ఇదే పరిస్థితి
- ఒక్కో నియోజకవర్గంలో ఒక్కోవిధంగా ఎఫెక్ట్
- సర్ది చెప్పేందుకు సిట్టింగ్‌ల నరకయాతన
- బెట్టు వీడేందుకు నిరాకరిస్తోన్న లీడర్లు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పరిస్థితి అంత ఆశాజనకంగా లేదనే చెప్పాలి. సీఎం కేసీఆర్ ముందస్తుగా ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేయడం.. అందులోనూ సిట్టింగ్‌లను ఫైనల్ చేయడం.. కొత్త తలనొప్పులను తీసుకొచ్చిందనే చెప్పాలి. వాస్తవానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో సగానికి పైగా ఎమ్మెల్యేలు ఇటు సొంత పార్టీ లీడర్లు.. అటు ప్రజల నుంచి సైతం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవడం అందరికీ విదితమే. అయినా పార్టీ అధిష్టానం సిట్టింగ్‌లను సెలెక్ట్ చేయడంతో ఇప్పటికే ఎమ్మెల్యేలను విభేధించి వేరు కాపురం పెట్టిన నేతలందరికీ మింగుడు పడడం లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ సదరు ఎమ్మెల్యే అభ్యర్థికి సహకరించబోయేది లేదంటూ నిరసనలు వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో తీవ్ర అసంతృప్తి ఉండగా, మరికొన్ని నియోజకవర్గాల్లో ఇతర పార్టీల లీడర్లను చేర్చుకోవడంతో సీటు కోసం పోటీ పెరిగిందని చెప్పాలి. ప్రధానంగా కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ రెండు ముక్కలుగా విడిపోయింది. సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఒక గ్రూప్ కాగా, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, కోదాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మినారాయణ తదితరులంతా మరో గ్రూప్‌గా తయారయ్యారు. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావును బుజ్జగించేందుకు ఆయన ఇంటికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వెళ్లగా, ఇంట్లో ఉండి సైతం వేనేపల్లి చందర్‌రావు.. ఎమ్మెల్యే బొల్లంను కలవకపోవడం గమనార్హం. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నోముల భగత్‌కు టికెట్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యాదవ సామాజిక వర్గానికి చెందిన నేతలు కట్టెబోయిన అనిల్‌కుమార్, కడారి అంజయ్యయాదవ్, గురువయ్య, మన్నెం రంజిత్ తదితరులు ఇప్పటికే పలుమార్లు సమావేశమై.. ఎమ్మెల్యే భగత్‌కు టికెట్ ఇవ్వొద్దంటూ తీర్మానించారు. అదేవిధంగా దేవరకొండ, ఆలేరు, నకిరేకల్, మునుగోడు, నల్లగొండ నియోజకవర్గాల్లో ఇదే తరహాలో రచ్చ రచ్చయ్యింది.

పోటీలోకి బీఆర్ఎస్ రెబెల్స్..

అసెంబ్లీ ఎన్నికల సీజన్ ఊపందుకోవడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇప్పటికే అన్ని టికెట్లను అధిష్టానం సిట్టింగులకు కట్టబెట్టింది.దీంతో ఆయా నియోజకవర్గాల్లో రెబెల్స్ భారీగానే బయటికొస్తుండగా, మరికొంతమంది మాత్రం సమయం కోసం వేచిచూస్తుండడం గమనార్హం. అయితే రెబెల్స్ వల్ల బీఆర్ఎస్‌కు గట్టి దెబ్బ తగలడం ఖాయంగా కన్పిస్తోంది. నల్లగొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి టికెట్ ఖరారు కాగా, రెబెల్స్‌గా పిల్లి రామరాజుయాదవ్, చాడ కిషన్‌రెడ్డిలు రంగంలోకి దిగనున్నట్టు తెలుస్తోంది. నాగార్జునసాగర్ నుంచి యాదవ సామాజికవర్గానికి చెందిన నేతలు కట్టెబోయిన అనిల్‌కుమార్, గురువయ్య, కడారి అంజయ్య, మన్నెం రంజిత్, కోదాడ నుంచి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, వేనేపల్లి చందర్‌రావుతో పాటు మరో ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ రెబెల్స్‌గా బరిలోకి దిగనున్నట్టు సమాచారం. ఆలేరు నుంచి మోత్కుపల్లి నర్సింహులు, తుంగతుర్తి నుంచి మందుల సామేలు, సూర్యాపేట నుంచి వట్టె జానయ్యయాదవ్, నకిరేకల్ నుంచి వేముల వీరేశం, అదేసమయంలో దేవరకొండ నుంచి ఓ మున్సిపల్ ఛైర్మన్, హుజూర్‌నగర్ నుంచి పిల్లుట్ల రఘు తదితరులు రెబెల్స్‌గా పోటీలో ఉండనున్నారు.

రెబెల్స్ పోటీలో ఉంటే భారీ ఎఫెక్ట్..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాదాపు 8 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ రెబెల్స్ పోటీలో ఉండనున్నట్టు తెలుస్తోంది. ఇందులోనూ అందరూ బలమైన సామాజికవర్గాల నుంచి వచ్చినవారు కావడంతో పాటు ఎన్నికల వ్యయానికి ఏమాత్రం తగ్గని నేతలు ఉండడం గమనార్హం. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. ఒక్కో రెబెల్స్ అభ్యర్థి నియోజకవర్గంలోని 10వేల ఓట్లను ప్రభావితం చేయనున్నట్టు నిఘా వర్గాలు అంచనకు వచ్చాయి. ఒకవేళ అదే నిజమైతే.. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికలు కష్టతరంగానే మారనున్నాయి. ఎందుకంటే.. ఈసారి ఎన్నికల్లో 10వేలకు అటుఇటుగా ఉంటుందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. ఒకరిద్దరూ ఎమ్మెల్యేలు మినహా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వారంతా బీఆర్ఎస్ నుంచి మూడోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నవారే. దీంతో వారి బలాబలాల ప్రకారం.. నిజంగా రెబెల్స్ పోటీలో ఉంటే మాత్రం బీఆర్ఎస్ గెలుపోటములను వారే డిసైడ్ చేస్తారనడంలో ఏలాంటి సందేహం లేదు.



ఓటరు నమోదు శాతం ఎక్కువ జరగాలి

- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఓటర్ నమోదు శాతం ఎక్కువ జరగాలని, ఆ దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా కృష్ణాకాలనీలో పోలింగ్ కేంద్రం 66ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శనివారం,ఆదివారం 2,3వ తేదీలలో ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.అర్హులైన ప్రతిఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.అందరు బూత్ స్థాయి అధికారులు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఉండి ఓటరు నమోదు కోసం మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తులు స్వీకరించాలన్నారు.బీఎల్ఓలపై పర్యవేక్షణ కొరకు సూపర్వైజర్లను నియమించామని తెలిపారు.పీఎస్ 66 పోలింగ్‌కేంద్రంలో వచ్చిన దరఖాస్తులు ఫామ్ 6 ద్వారా 18 , అలాగే ఫామ్ 8 ద్వారా 40 దరఖాస్తులను పరిశీలించారు. అన్ని పీఎస్‌లలో ఉన్న సిబ్బంది బీఎల్ఓ యాప్‌లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు,తహసీల్దార్లు బూత్ స్థాయిలో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే నాలుగు నియోజక వర్గాలలో రెండు వాహనాల చొప్పున ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు చైతన్యం కోసం ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు.కొత్తగా 18, 19 ఏళ్ళు నిండిన యువకులను నమోదు చేయడంలో.బీఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని అన్నారు. ఎవరైనా చనిపోయిన ఓటర్లు ఉంటే వారి వివరాలు డబల్ ఓటర్ల వివరాలు కూడా నమోదు చేస్తారని ఆ తర్వాత వీటిని తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీరబ్రహ్మాచారి,డీజీడబ్యూఓ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి,బీఎల్ఓ సూపర్‌వైజరు బి.లింగయ్య, నరేందర్, బీఎల్ఓ రెహన, తదితరులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు పొందాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ప్రజలను కోరారు . శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 66, 67 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహణ తీరుతెన్నులను, ఓటరు జాబితాలను, రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల వివరాలను, ఇప్పటి వరకు ఎంత మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నది, ఫారమ్ - 6, 8 ఎన్ని వచ్చాయని పరిశీలించారు. తొలగించిన లిస్ట్ మళ్లీ ఒకసారి పరిశీలించాలని, ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి కుటుంబ సభ్యులతో డెత్ సర్టిఫికెట్ తీసుకొని ఫామ్ 7 ద్వారా దరఖాస్తు తీసుకోవాలని కోరారు. రిమార్కులు వివరంగా రాసి తొలగింపు కోసం చర్యలు తీసుకోవాలని, కొత్త ఓటర్లు మిస్ కాకుండా చూడాలని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. బూతు లెవల్ అధికారులు ఓటర్ లిస్ట్ చదివి వినిపించాలని, తద్వారా డబుల్ ఓటర్లు, డెత్ ఓటర్లను తొలగించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి తాసిల్దార్ దేశ్యా, ఆర్ఐ రఘూరామ్, బూతు లెవల్ అధికారులు మమత, సునీత పాల్గొన్నారు.

బీసీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

బీసీలలో పూర్తిగా వెనుకబడిన కులాలకు రజకులు ,నాయీ బ్రాహ్మణులు ,కుమ్మరి ,చెర్ల కమ్మరి ,అవుసలు, పూసల వారికి బీసీ బంధు కింద లక్ష రూపాయలు ఇచ్చి వారిని ఆదుకుంటున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని డీసీసీబీ ఛైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గొంగిడి నిలయంలో కాంగ్రెస్ పార్టీ నుండి 200 మంది ముదిరాజులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ సంక్షేమ ఫలాలు అందని కుటుంబం లేదని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో హైట్రిక్ సాధించి మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ గొడుగు బాలయ్య,హమాలి సంఘం అధ్యక్షులు నాయని మైసయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొడుగు పెద్ద బాలయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి రజక సంఘం నాయకులు ఎస్ తిరుమలేష్ ,పిఎసిఎస్ ఉపాధ్యక్షులు కాకర ఉపేందర్ ,ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి,మాజి ఎంపిటిసి రంగా వీరస్వామి నాయకులు పల్లె సంతోష్ గౌడ్ జస్వంత్ కరీం భాష పాల్గొన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని 7వ వార్డులో ఆయన పర్యటించి, వార్డులోని సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చౌటుప్పల్‌లోని ఊరచెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో పట్టణాలు, గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణగౌడ్, కానుగు బాలరాజు, భీమిడి రాంరెడ్డి, ఎంఎస్.గౌడ్, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, సుర్కంటి నవీన్‌రెడ్డి, ఊదరి వెంకటేశ్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కామిశెట్టి భాస్కర్ పాల్గొన్నారు.





కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మరు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

కాంగ్రెస్ పార్టీ హామీలు పజలు నమ్మరని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం కుందేలుబాయి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని శమాలబాయి తండా వాసులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కరడు గట్టిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో జాతీయ పార్టీలు బేజారు అవుతున్నాయన్నారు.అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ తుం నాగార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్వతాలు, జబ్బార్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లలో అవగాహన కోసం స్వీప్ ఆక్టివిటీ ర్యాలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఓటర్లలో అవగాహన కోసం ఓటు హక్కు వినియోగం కోసం పట్టణంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం స్వీప్ యాక్టివిటీ ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ఈ ర్యాలీని నిర్వహించారు.ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ,వినియోగించుకోవాలని ఏమైనా లోపాలు ఉన్నట్లయితే సరి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,డీటీ ఎలక్షన్ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఓటు నమోదు స్పెషల్ క్యాంపులను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని 79, 80, 86, 88, 89, 90, 93, పోలింగ్ కేంద్రాలను శనివారం ఆర్డీవో బీ. చెన్నయ్య సందర్శించి ఓట్ల నమోదు సవరణను పరిశీలించారు. 18 సంవత్సరాల నిండిన వారి ఓట్లను తప్పనిసరిగా నమోదు చేయాలని వయసు నిర్ధారణ కోసం తప్పనిసరిగా స్కూల్ సర్టిఫికెట్ జత చేయాలని సూచించారు. ఆదివారం కూడా పోలింగ్ కేంద్రాల వద్ద స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నామని బీఎల్వోలు బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ హాజీ బాబా ఉన్నారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించింది బీఆర్ఎస్సే

నవతెలంగాణ-మద్దిరాల



యాదవులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్,యాదవ సంఘం జిల్లా నాయకులు కోడి శ్రీనివాస్‌యాదవ్,మండల నాయకులు వల్లపు రమేష్‌యాదవ్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు.బహుజన వాదం ముసుగులో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య అనేక అరాచకాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. ప్రతిపక్షాలతో చేతులు కలిపి అన్నం పెట్టిన వారికే సున్నం పెడ్తున్నాడని, మంత్రి జగదీశ్‌రెడ్డిని అకారణంగా బదనాం చేసే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యాదవుల రాజకీయ ఎదుగుదలకు మంత్రి జగదీశ్‌రెడ్డే కారణమన్నారు.పార్టీలో ఉంటూ పార్టీని దెబ్బ తీయాలని చూసే వారు బారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.జానయ్యయాదవ్ తీరు మా యాదవ జాతికే మచ్చ తెచ్చే విధంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌పై అవగాహన లేకుండా మాట్లాడడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా అవగాహనతో మాట్లాడండి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే జనం కాంగ్రెస్ పార్టీ మీద తిరగబడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు మేకల అరుణ్ యాదవ్, తీగల రవి యాదవ్,దగ్గుల సురేష్ యాదవ్, కోడి మహేష్ యాదవ్, అనిల్ యాదవ్, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.

వట్టెజానయ్యయాదవ్‌పై అక్రమకేసులను ఎత్తివేయాలి

నవతెలంగాణ- సూర్యాపేట


సూర్యాపేట

ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యావంతుల వేదిక న్యాయ విభాగం అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యావంతుల వేదిక న్యాయ విభాగం అధ్యక్షుడు సుంకరబోయిన రాజుయాదవ్ అధ్యక్షతన శనివారం స్థానిక గాంధీనగర్‌లోని వట్టెజానయ్యయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.మంత్రి జగదీశ్‌రెడ్డి తన అధికార బలంతో బడుగు, బలహీన వర్గాలను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని విమర్శించారు. ఇలాంటి సిగ్గుచేటు చర్యలకు పాల్పడితే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఇకనైనా మంత్రి తన వక్రబుద్ధిని మార్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యూవీవే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుతయాదవ్, యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాదం బలరాంయాదవ్, యాదవ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల సైదులుయాదవ్, యాదవ విద్యావంతుల వేదిక అధికార ప్రతినిధి శేషుయాదవ్, మల్లికార్జునయాదవ్, అల్లి వేణుయాదవ్, నారబోయిన వెంకటయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్య సమాజం సిగ్గుపడేలా జానయ్య ఆరోపణలు

తిరుమలగిరి : మంత్రి జగదీశ్‌రెడ్డిపై వట్టె జానయ్య ఆరోపణలు చూస్తుంటే యావత్ సభ్యసమాజం సిగ్గుపడుతుందని బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య శనివారం ప్రకటనలో అన్నారు. ఉమ్మడి జిల్లాలో 60 ఏండ్లుగా యాదవులకు ఇంత పెద్ద ఎత్తున రాజకీయంగా అవకాశాలు కల్పించలేదని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో ఒక రాజ్య సభ, ఇద్దరు ఎమ్మెల్యేలు, డీసీఎంఎస్ చైర్మెన్, కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా పార్టీ అధ్యక్ష పదవి, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, కౌన్సిలర్లుగా యాదవులకు అవకాశాలు కల్పించిన ఘనత ఒక్క జగదీశ్‌రెడ్డికే దక్కిందన్నారు.సూర్యాపేటను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన మంత్రి మీద ఒక కబ్జాకోరు వట్టెజానయ్యయాదవ్ విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.సామాన్య కుటుంబం నుండి వచ్చిన జానయ్యకుఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు.అమాయక ప్రజలను భయపెట్టి ఆస్తులను ఆక్రమించిన జానయ్యకు మంత్రిని విమర్శించే స్థాయి లేదన్నారు.ఎవ్వరూ ఎన్ని కుతంత్రాలు చేసిన సూర్యాపేటలో 3వ సారి మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపుతథ్యమన్నారు.

'ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు'

- జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ మెంబర్, జిల్లా బీఆరెస్ యువజన నాయకులు పంతం కృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి, ఆలేరు ఎమ్మెల్యే గా మూడవ సారి అవకాశం కల్పించి టికెట్ కేటాయించిన సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తుదని దిమా వ్యక్తం చేశారు . మంత్రి గా సునీత మహేందర్ రెడ్డి ని చూస్తామని ఆశా భావం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ దేశానికి దిక్సూచి అని , దేశానికి కేసీఆర్ మోడల్ అవసరం ఉందన్నారు. రాష్ట్రం లో సీఎం కెసిఆర్ రైతంగానికి పెద్దపిట వేసి, ఎన్నో అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టారన్నారు.సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులను నిర్మించి కేసీఆర్ ఎంతో మేలు చేశారన్నారు. రైతు సర్కారు రావాలన్నదే ప్రజలు, బీఆర్ఎస్ ఆకాంక్ష అని తెలిపారు. దేశం లో బీఆరెస్ అతి పెద్ద పార్టీగా అవతరిస్తుందన్నారు.

రమాదేవి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన కోట జనార్ధన్ కుమార్తె కోట రమాదేవి మృతి చెందారు. శనివారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఎండీ.యూసుఫ్, నక్షత్, ప్రసాద్, మహేష్, మధు, భాస్కర్, సతీష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, మునుగోడు ఇన్‌చార్జి మెరుగు రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలని తక్షణమే అమలు చెయ్యాలని కోరుతూ శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్‌కు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, ఉపాధ్యక్షులు ధర్మ, శంకర్, సాయి, శ్రీను, యాదయ్య, నరసింహ, శివ తదితరులు, పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు పెంపు

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదవ తరగతి ఇంటర్ ప్రవేశాల గడువును ఈనెల 21వ తేదీ వరకు పొడిగించినట్లు వెల్మగూడెం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్ హిమవంత్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి దరఖాస్తుకు 14 ఏళ్ళు పూర్తిగా నిండి టీసీ, ఆధార్, కుల సర్టిఫికెట్, పాస్ ఫోటోలు, అలాగే ఇంటర్ దరఖాస్తుకు 15 సంవత్సరాల వయసు నిండి పదవ తరగతి మెమో, టీసీ, కుల సర్టిఫికెట్, ఆధార్, ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఇంటర్ ఒకేషనల్‌లో ఒక సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉందని, కావున విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెద్దవూర

అక్టోబర్ ఒకటిన హాలియా పట్టణ కేంద్రంలో నిర్వహించే బహుజన సింహ గర్జన సభను విజవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ నాగార్జున సాగర్ ఇన్‌చార్జి అదిమల్ల వెంకటేష్ అన్నారు. శనివారంపెద్దవూర మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల దగ్గర బహుజన చైతన్య సైకిల్ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. హాలియా కేంద్రంలో జరగబోయే బహుజన సింహగర్జన సభ విజయవంతం చేయడం కోసం పెద్దవూర మండలంలో ఈ నేల 4 నుంచి అన్ని గ్రామాలలో బహుజన చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కుక్కముడి ముత్యాలు, మండల ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల సత్యనారాయణ, మంద ఏలియా, గ్రామశాఖ అధ్యక్షుడు తరి రవికుమార్, తరి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కొన్‌రెడ్డి లక్ష్మయ్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతున్నారు. ఆయన శస్త్ర చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరు అయిన లక్ష రూపాయల ఎల్ఓసీని నాంపల్లి మండలం రైతుబంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్, ఎల్ఓసి కోసం సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి , నాంపల్లి మండల రైతుబంధు సమితి కన్వీనర్ రవీందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

నూతన వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి కోరారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగ సంఘం భవనములో జీ.దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న మూడు డీఆర్‌లు ప్రకటించాలన్నారు. బకాయిలు వాయిదా పద్ధతి కాకుండా ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రయివేటు వైద్యశాలలో ఈ హెచ్ఎస్‌పై క్యాస్లెస్ రకాల వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, నూరు లింగయ్య, ఆడిటర్ వనం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రాములు మృతికి సంతాపం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు ఓరుగంటి రాములు అకాల మృతికి శనివారం బీజేపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపురి రవీందర్, చిట్యాల పట్టణ కేంద్రంలో శనివారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు,పల్లె వెంకన్నగౌడ్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వనర్ గుండాల నరేష్ గౌడ్, మండల కిసాన్ మూర్చ నాయకులు రేముడాల లింగస్వామి,సీనియర్ నాయకులు వినోద్ పటేల్,గంజి తులసి దాస్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

•ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



18 సం. లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎన్నికల విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా గత నెల 21 నుండి ఈ నెల 19 వరకు నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు, ఓటర్ జాబితా మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ఫారం 6, 7 ,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేక మార్కింగ్ చేయడం, తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు జే. శ్రీనివాస్, హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డీవోలు చెన్నయ్య, శ్రీరాములు, రవి, యూనిట్ 2 డిప్యూటి కలెక్టర్ దామోదర్, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-దామరచర్ల

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు దోహదపడతాయని మండల పరిషత్ అధ్యక్షురాలు నందిని రవితేజ అన్నారు. దామరచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులు ఆమె అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోము సైదిరెడ్డి, మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయులు పోలగాని పిచ్చయ్య, కో ఆప్షన్ నెంబర్ నాగుల్ మీరా, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల కేద్రంలో స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ప్రముఖ చిత్రకారుడు, ఉపాధ్యాయుడు అయిన సిలివెరు యాదగిరి చేత విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఉపయోగించి విద్యార్థుల నైపుణ్యాల ద్వారా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు నిర్వహించటం వల్ల విద్యార్థులలో ఆలోచన, నైపుణ్యాలను వెలుగు తీసి ప్రయోగ పద్ధతిలో విద్యను ఎలా అభ్యసించాలో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల చైర్మెన్ బండి వీణ అనిల్ కుమార్‌రెడ్డి, ఏఓ పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-డిండి

డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రాత్లావథ్ సొమ్ల తండ్రి సేవ్య ఇల్లు స్లాబ్ కూలి పోయి తృటిలో ప్రాణపాయము తప్పింది. ఇంటి ముందు ఉన్న ఆటో పూర్తిగా ధ్వంసమైంది. బాధిత కుటుంబానికి నివసించడానికి గూడు లేనందున ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి తక్షణ కొంత ఆర్థిక సహాయం చేసి, డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాట్లావత్ చిన్ని, బిచ్చలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అందుడికి అండగా ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పీఏ పల్లి మండల పరిధిలోని బాలాజీ నగర్ తండాకు చెందిన రామావత్ సక్రు నాయక్ కుమారుడు అయిన రమాత కస్ను నాయక్ (25) సంవత్సరాలు పుట్టుకతోనే రెండు కండ్లు చూపులు కోల్పోవడంతో ఎక్కడ కూడా నిరాశ చెందకుండా చదువులో ముందుంటూ డిగ్రీ పూర్తి చేశాడు. ఉన్నత చదువులు చదువులు చదువుకోనీ ప్రభుత్వ కొలువును సాధించేందుకు ఆశ పడుతుండడంతో పేదరికం అడ్డు పడడంతో ఆన్‌లైన్ శిక్షణ పొందేందుకోసం సెల్ ఫోన్‌ను కొనలేని దుస్థితిలో ఉండగా ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలను గత వారం రోజుల కింద కలిసి తన బాధను చెప్పుకోగా ఎంపీపీ పెద్ద మనసు చేసుకొని తమ వంతు సహాయంగా కస్ను నాయక్‌కు రూ.14వేల విలువ గల ఓ సెల్ ఫోన్‌ను శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు తనను ఆదుకున్న ఎంపీపీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట క్రాంతి కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, ఉపసర్పంచ్ మంగ్య నాయక్, శివ, మబ్బులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులకే దళితబంధు ఇస్తామనడం సరికాదు

నవతెలంగాణ-నాగారం

దళితబంధు పథకం బీఆర్ఎస్ నాయకులకే అని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చెప్పడం సిగ్గుచేటని బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు అన్నారు. శనివారం బహుజన సమాజ్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు ఈదుల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వచించిన కార్యక్రమానికి ఆయన మాట్లాడారు. నాగారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు రెండవ విడత దళితబంధు, బీసీబంధు పథకాలు ఎమ్మెల్యే, మండలఅధ్యక్షుడు చెప్పిన తమ పార్టీ నాయకులకే ఇస్తున్నారని ప్రజలు వాపోతున్నారన్నారు.అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు,ఎంపీడీవో శోభారాణిలకు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల కార్యదర్శులు అందే బాలరాజు, తాండోజు వెంకన్న, శేఖర్, ఎలేందర్ సైదులు,నాగరాజు యాకోబు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాములుకు నివాళులు

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని జమస్తాన్ పల్లి గ్రామంలో జినుకల రాములు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామిగౌడ్ మృతుడి ఇంటికి వెళ్లి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. వారివెంట గ్రామ సర్పంచ్ పంతంగి పద్మ స్వామిగౌడ్, గ్రామస్థులు ముంత మారేశ్, ముంత లక్ష్మయ్య, జాజుల రవి,జినుకుంట్ల ముత్యాలు, పగిల్ల మహేందర్, ప్రసాద్, తదితులున్నారు.

బీజేపీ సీనియర్ నాయకుడు రాములు మృతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా మాజీ అధ్యక్షులు ఓరుగంటి రాములు శనివారం జిల్లా కేంద్రంలోని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు. మిర్యాలగూడ రోడ్డులోని బీటీఎస్ ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొని తీవ్ర గాయాలై జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఎమ్మెల్యే సంతాపం

బీజేపీ సీనియర్ నాయకులు ఓరుగంటి రాములు మృతికి నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సంతాపని తెలిపారు. ప్రయివేట్ హాస్పిటల్‌లో ఉన్న రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరుగంటి రాములు తనకు మంచి మిత్రుడని, నల్లగొండ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన చెందారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-త్రిపురారం

రాబోయే రోజుల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి దేవాలయానికి ఎంతోకొంత తనవంతు కృషి చేస్తానని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం త్రిపురారం మండలం బాబు సాయి పేట గ్రామంలో గల గంగాదేవమ్మ తల్లి ఆలయానికి రూ.50,116, వేణుగోపాలస్వామి దేవాలయానికి రూ.50,116, అదేవిధంగా గ్రామ కోలాటబృందని 20,116 ఆయన విరాళంగా అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, ఉపసర్పంచ్, గంగుల శ్రీనివాస్, జజాల రామారావు, గొపగాని చిన్న మట్టయ్య, బొడ్డు సాయిలు, గుండెబోయిన యాదయ్య, రైతు బంధు అధ్యక్షుడు గొపగాని పెద్ద వెంకయ్య, గొల్ల అజయ్ వర్మ, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాల తొలగింపుకు నోటీసులు జారీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్ పిల్లర్ సెంటర్ నుండి జెన్కో గెస్ట్ హౌస్ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న నిర్మాణాలను తొలగించాలని మున్సిపాలిటీ అధికారులు శనివారం నోటీసులు జారీ చేశారు. కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణానికి రోడ్డు కిరువైపులా ఉన్న కట్టడాల తొలగింపుకు మున్సిపాలిటీ అధికారులు రంగం చేశారు. పిల్లర్ నుండి గెస్ట్ హౌస్ వరకు వ్యాపార సముదాయాలు, మెకానిక్‌లు తమ చేతి వృత్తులకు సంబంధించిన ఉపాధిని నిర్వహించుకుంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా నివాస గృహాలు ఉన్నాయి. వాటి నిర్మాణాలను తొలగించాలని అధికారులు నిర్ణయించారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

నవతెలంగాణ- భువనగిరి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, పోలింగ్ రోజున తప్పనిసరిగా ఓటు వేయాలని, అది మన బాధ్యత అని భువనగిరి మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి సూచించారు.శనివారం జాగృతి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఎన్నికల ఎస్ వి ఈ ఈ పి ప్రచార యాక్టివిటీలో భాగంగా నూతనంగా ఓటు నమోదు, ఓటరు యొక్క ప్రాముఖ్యతపై వివరించారు.